ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +



మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 83 | సోమవారం 22 డిసెంబర్ 2025 | పేజీలు - 12 వెల - రూ.. 5


Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## లోక్‌సభ నియోజకవర్గాలకు అధ్యక్షుల నియామకం

### బిసిలు 8 మంది, మైనార్టీ నుంచి ఒకరు, ఓసీ నుంచి 11 మంది, ఎస్సీ నుంచి నలుగురు, ఎస్టీ నుంచి ఒకరు...

***అమరావతి, డిసెంబర్ 21:***
టీడీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ముఖ్యమంత్రి టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించారు. 25 లోక్ సభ నియోజకవర్గాలకు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు నియామకం పూర్తయింది. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ.. సీనియార్టీ ప్రకారం పార్టీ పదవులను ప్రకటించారు. జిల్లా అధ్యక్షుల్లో బీసీకి చెందిన వారు 8 మంది, మైనార్టీ నుంచి ఒకరు, ఓసీ నుంచి 11 మంది, ఎస్సీ నుంచి నలుగురు, ఎస్టీ నుంచి ఒకరు ఉన్నారు. అదే విధంగా పార్టీ ప్రధాన కార్యదర్శులను ఎంపిక చేసారు.

అనకాపల్లి అధ్యక్షుడిగా బత్తుల తాతయ్య బాబు.. ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడును ప్రకటించారు. అదే విధంగా అరకు కు తేజోవతి - దత్తి లక్ష్మణరావును నియమించారు. శ్రీకాకుళం అధ్యక్షుడిగా మోదవలస రమేశ్ - ప్రధాన కార్యదర్శిగా పేరికట్ల విఠల్ రావు పేర్లను ప్రకటించారు. విశాఖకు చోడే వెంకట పట్టాభిరాం - లోడగ క్రిష్ణ, (మిగతా 2లో)



## తదుపరి ఎస్ఐఆర్ తెలంగాణలోనే

### ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ..



***హైదరాబాద్, డిసెంబర్ 21:***
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తదుపరి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ తెలంగాణలోనే అని తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ అమలవుతోందని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలోనూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు కెనడా కంటే తెలంగాణ పెద్దది అని తెలిపారు. రాష్ట్రంలో సగటున ఒక్కో బీఎల్‌వోకు 930 మంది ఓటర్లు వస్తారని జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.
కేంద్ర ఎన్నికల సంఘం ఈ ఏడాది జులైలో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించడం చాలా ముఖ్యమని స్పష్టం చేసింది. ఓటర్ల జాబితాల సమగ్రతను కాపాడటానికి దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ (మిగతా 2లో)

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ ఆత్మహత్యాయత్నం

***హైదరాబాద్, డిసెంబర్ 21:***
హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్‌మెన్ కృష్ణ చైతన్య హయత్‌నగర్‌లోని తన ఇంట్లో కృష్ణ చైతన్య గన్‌తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కామినేని ఆస్పత్రిలో చైతన్యకు చికిత్స జరుగుతుండగా పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య తండ్రి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆర్థిక సమస్యలు, బెట్టింగ్ వల్లే కృష్ణ చైతన్య ఆత్మహత్య యత్నం చేశాడనే వార్తలను ఖండించారు.
ఉదయం 6గంటలకు గన్ పేలిన శబ్ధం వచ్చిందన్నారు. తమ కోడలు సమాచారం ఇచ్చిన వెంటనే కృష్ణ చైతన్యను ఆస్పత్రికి తరలించామన్నారు. తమకు ఎలాంటి (మిగతా 2లో)





## వైకాపా అధినేత జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

***అమరావతి, డిసెంబర్ 21:***
వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వైసీపీ నేతలు, జగన్ అభిమానులు పుట్టినరోజు కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. (మిగతా 2లో)

## వీబీజీ రామ్ జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

### నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్రపతి భవన్

***ఢిల్లీ, డిసెంబర్ 21:***
ఆదివారం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నిరసనలు జరుగుతున్న సమయంలోనే, హైదరాబాద్‌లో శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు బిల్లుకు ఆమోద ముద్ర వేశారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్రపతి భవన్ ఆదివారం సాయంత్రం విడుదల చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇప్పుడు వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీబీజీ రామ్ జీ) అనే కొత్త పేరు పెట్టారు. (మిగతా 2లో)
యూపీఏ- 1 ప్రభుత్వం 2005లో





## 21న అతి పెద్ద రాత్రి

### అనుభూతి చెందిన ప్రకృతి ప్రేమికులు..

***హైదరాబాద్, డిసెంబర్ 21:***
శీతాకాలంలో ప్రకృతిలో కొన్ని మార్పులు ఆవిష్కృతమవుతున్నాయి. తొందరగా చీకటి పడిపోతుంది. ఉదయాన్నే పొగమంచు విజృంభిస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో తాజాగా ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 21న ఈ ఏడాదిలో అతి పెద్ద రాత్రి అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ రోజు(ఆదివారం) రాత్రి సమయం 13.30 నుంచి 14 గంటలు ఉంటుందని అంటున్నారు. సూర్యుడి సదరన్ హెమీస్ఫియర్(దక్షిణార్ధ గోళం) ప్రయాణం ఇవాల్టితో ముగిసి నార్తర్న్ హెమీస్ఫియర్(ఉత్తరార్ధగోళం)లో ప్రయాణం టెక్నికల్‌గా మొదలవుతుంది. ఈ సమయంలో సూర్యుడి నుంచి భూమి అత్యంత దూరంగా వెళ్తుంది. భూమి ధ్రువం నుంచి 23.4 డిగ్రీల వంపులో ఉండటం వల్ల శీతాకాలపు అయనాంతాన్ని అనుభవిస్తున్నారు. దీనివల్ల రాత్రి సమయం రోజు ఉండేదాని కంటే ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## తొక్కలో సిటీ ఎవడికి కావాలి...

### హైదరాబాద్‌ను నువ్వేమైనా పెంచావా.. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా.. సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్..


***హైదరాబాద్, డిసెంబర్ 21:***
నీ ఫ్యూచర్ సిటీ.. తొక్కలో సిటీ ఎవడికి కావాలని సీఎం రేవంత్ రెడ్డిని కేసీఆర్ నిలదీశారు. . హైదరాబాద్‌ను నువ్వేమైనా పెంచావా అని నిలదీశారు. 400 ఏండ్ల చరిత్రతో హైదరాబాద్ పెద్ద సిటీ అయ్యిందని తెలిపారు. ఆదివారం తెలంగాణ భవన్ వేదికగా నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా అన్ని రాష్ట్రాలకు పెద్ద సిటీలు తయారవవ్వని తెలిపారు. బెంగాల్‌కు కోల్‌కతా ఉంది.. మహారాష్ట్రకు ముంబై ఉంది.. మనకు హైదరాబాద్ ఉంది.. కర్ణాటకకు బెంగళూరు ఉంది.. తమిళనాడుకు చెన్నై ఉంది.. ఢిల్లీ ఇవి కాకుండా వేరే రాష్ట్రాలకు లేవు అని గుర్తుచేశారు. అంత చరిత్ర ఉన్న హైదరాబాద్ మహానగరాన్ని దృష్టిలో పెట్టుకుని ఫార్మా సిటీ తీసుకొచ్చామని తెలిపారు. ఇవాళ సిటీ మొత్తం గబ్బు లేచిపోవాలి.. నువ్వేమో ఫ్యూచర్ సిటీ.. తొక్కలో సిటీ అని దిక్కుమాలిన పాలసీలు తీసుకొస్తూ.. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేస్తున్నావని మండిపడ్డారు.
రియల్ ఎస్టేట్ మొత్తం బ్రోకర్ దందానే అని ప్రశ్నించారు. అలాగే తాము ఫార్మా సిటీని ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందో వివరించారు. ‘ అనుకోకుండా కొన్ని ప్రాంతాలకు, కొన్ని రాష్ట్రాలకు కలిసొస్తాయి. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో కలరా వ్యాధి వ్యాపించి ప్రజలు ఇబ్బడి



ముబ్బడిగా చనిపోయారు. అప్పుడు ఎక్కడికక్కడ లోకలైజ్‌డ్ ప్రొడక్షన్ ఉండాలని ఐడీపీఎల్ అని పెట్టారు. వాటిని కొన్ని కీలక రాష్ట్రాల్లో పెట్టారు. అందులో ఒకటి హైదరాబాద్‌కు వచ్చింది. ఐడీపీఎల్ పుణ్యమా అని కొంతమంది నేర్చుకుని బయటకొచ్చి స్వయంగా కంపెనీలు పెట్టి విస్తరించారు. వాటిలో అంజిరెడ్డి ఒకరు.. ఆయన దగ్గర పనిచేసిన వాళ్లు కూడా బయటకొచ్చి వాళ్లు కూడా కంపెనీలు పెట్టారు. ఇలా హైదరాబాద్ నగరం మెడికల్, ఫార్మా హబ్‌గా మారింది. అలా ఫార్మా ఎకో హైదరాబాద్‌లో బిల్డ్ అవ్వడం వల్ల ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి. ఇప్పుడు మూడో వంతు ప్రపంచానికి జీనోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సిన్ సరఫరా అవుతుంది.’ అని కేసీఆర్ తెలిపారు.

ప్రజలు ఎక్కడ చూసినా బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోవడమే దీనికి కారణమని చెప్పారు.
నిజాం కాలం నుంచి ఫార్మా కంపెనీలు వస్తూ వస్తూ.. హైదరాబాద్ ఫార్మారంగానికి బెస్ట్ డెస్టినేషన్‌గా మారిందని కేసీఆర్ తెలిపారు. అయితే ఆ కంపెనీల్లోని రసాయన కారకాలు ఇబ్బందిని కలిగిస్తాయి. దీని నుంచి హైదరాబాద్‌ను బయటపడాలి.. అలా అని ఫార్మాను వదులుకోలేం.. అందుకే నాలుగు టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను వెతికామని తెలిపారు. ‘ మందులు తయారుచేసే క్రమంలో కొంత వేస్టేజి ఉంటుంది.. దాన్ని ఎలా మేనేజ్ చేయాలంటే కొంత తెలివి కావాలి. ఒక ఫార్మా కంపెనీ ముందు నుంచి వెళ్తే మన దగ్గర వాసన వస్తది.. అదే వేరే దేశంలో అయితే అలా రాదు.. వాటి గురించి తెలుసుకోవడానికి ప్రపంచ దేశాలు తిప్పించాం. ప్రపంచవ్యాప్తంగా తిప్పి ఒక ఆలోచనకు వచ్చాం. ఈ క్రమంలోనే జడ్ఎల్‌బీ అని వచ్చింది.. అంటే జీరో లిక్విడ్ బేస్. వ్యర్థాలను జీరో లిక్విడ్ చేస్తారు. దాని వల్ల కాలుష్యం రాదు. అంతర్జాతీయంగా అది సక్సెస్ అయ్యింది. అయితే మనం ఆ సిస్టమ్ పెట్టుకోవాలని.. అలాగే ఫార్మా యూనివర్సిటీ పెట్టుకోవాలని అనుకున్నాం. ‘ అని కేసీఆర్ వివరించారు.
ఈ ఆలోచనతో హైదరాబాద్‌లోని ఫార్మా రంగానికి చెందిన వ్యాపారవేత్తలను నేనే స్వయంగా హెలికాప్టర్‌లో తీసుకెళ్లి ముచ్చర్లలోని స్థలాన్ని చూపించానని తెలిపారు. వాళ్లు కూడా ఆ స్థలం సెట్ అవుతుందని చెప్పడంతో ఫార్మా సిటీ నిర్మాణానికి రూపకల్పన చేశామన్నారు. దీనికోసం ఐదారు సంవత్సరాలు కష్టపడి, రైతాంగంతో ఘర్షణ పడకుండా 14 వేల ఎకరాలను సమీకరించామని తెలిపారు. 20 వేల ఎకరాలు లక్ష్యంగా పెట్టుకుంటే తాము అధికారంలో ఉన్న సమయంలో 14 వేల ఎకరాలను సమీకరించగలిగామని పేర్కొన్నారు. జీడిమెట్ల, చర్లపల్లిలోని (మిగతా 2లో)

## విద్యార్థినిని బలిగొన్న చర్మవ్యాధి మందు..



***అనంతపురం రూరల్, డిసెంబర్ 21:***
చర్మ వ్యాధికి వాడిన మెడిసన్ ఆ విద్యార్థినిని బలి తీసుకుంది. దీంతో తల్లిదండ్రులతో పాటు స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. చర్మ వ్యాధితో పాటు ఒబేసిటీ మందులు డోస్ ఎక్కువ విద్యార్థిని మృతి చెందిన ఘటన అనంతపురం జిల్లా ఎస్కే యూనివర్సిటీలో చోటుచేసుకుంది. నందికొట్కూరుకు చెందిన విద్యార్థిని మాధుర్య గత కొంతకాలంగా స్కిన్ ట్రీట్మెంట్‌తో పాటు.. ఒబేసిటీ కారణంగా బరువు తగ్గేందుకు కూడా మందులు వాడుతుంది. ఎస్కే యూనివర్సిటీలో ఎమ్మెస్సీ సెకండ్ ఇయర్ చదువుతున్నమాధుర్య అక్కడే హాస్టల్లో ఉంటోంది. ఆమెకు ఫిట్స్ రావడంతో యూనివర్సిటీ హాస్టల్ సిబ్బంది అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మాధుర్య చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే విద్యార్థిని మాధుర్య చర్మవ్యాధి, ఒబెసిటీకి వాడుతున్న మందుల డోస్ ఎక్కువ అవ్వడం వల్ల గుండె నొప్పితో పాటు ఫిట్స్ కూడా వచ్చి చనిపోయినట్లు వైద్యులు భావిస్తున్నారు. విద్యార్థిని మాధుర్య ఆకస్మిక మృతితో తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆమె చర్మవ్యాధికి.. ఒబేసిటీకి ట్రీట్మెంట్ ఎక్కడ తీసుకుంటుంది. ఏం మందులు వాడుతోంది, మందుల కాంబినేషన్ ఏమైనా వికటించిందా అనే దానిపై ఇప్పటికే పోలీసులు ఆరా తీస్తున్నారు. మాధుర్య మృతిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని మరింత లోతుగా విచారణ చేపడుతున్నారు.

# జగన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

(మొదటి పేజి (తరువాయి)

చంద్రబాబు, పవన్ కల్యాణ్, షర్మిల, విజయసాయిరెడ్డితోపాటు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ ప్రముఖులతోపాటు దేశంలోని పలువురు రాజకీయ ప్రముఖులు జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా బర్త్ డే విషెస్ తెలియజేశారు.'శ్రీ వైఎస్ జగన్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను' అని చంద్రబాబు కాంక్షించారు.

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జగన్మోహన్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. 'మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను' అంటూ పవన్ కల్యాణ్ ట్విటర్ వేదికగా జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైఎస్ జగన్‌కు ఆయన చెల్లి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ట్విటర్ వేదికగా 'వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అంటూ షర్మిల పేర్కొన్నారు.

వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్ మోహన్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని.. ప్రజాసేవలో మీకు మరింత శక్తి, విజయం లభించాలని కోరుకున్నారు.

# ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజి (తరువాయి)

ఆర్థిక ఇబ్బందులు లేవని తమ కుటుంబం ఆర్థికంగా స్ట్రాంగ్ గా ఉందని అన్నారు. బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లాంటి అలవాట్లు కూడా తమ కుమారుడికి లేవని చెప్పారు. మళ్లీ డ్యూటీకి వెళ్లేందుకే సర్వీస్ రివాల్వర్ ఇంటికి తీసుకుని వచ్చి ఉంటాడని అనుకున్నట్టు తెలిపారు. ప్రస్తుతం సర్జరీ జరుగుతోందని, అసలేం జరిగిందో పోలీసుల దర్యాప్తులో తెలుస్తుందన్నారు.

ఆర్థిక ఇబ్బందుల వల్లే కృష్ణ చైతన్య ఆత్మహత్యాయత్నం చేశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈ విషయాన్ని సంచలనం చేయవద్దని కోరారు. ఎల్బీ నగర్ కామినేని ఆసుపత్రిలో కానిస్టేబుల్ చైతన్యను కలిసినట్టు చెప్పారు. అతని పరిస్థితి విషమంగా ఉందని, బతికే అవకాశం చాలా తక్కువగా ఉందన్నారు. దాదాపు 2 సంవత్సరాల క్రితం బెట్టింగ్ యాప్‌లు/గేమింగ్ యాప్‌లలో పాల్గొనడం వల్ల అతను ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడని అన్నారు. దాదాపు 3 నెలల క్రితం కుటుంబ సమస్యలతో గొడవల వల్ల కృష్ణ చైతన్య ఇంటి నుండి వెళ్లిపోయాడన్నారు. అప్పటి నుండి కృష్ణ చైతన్య నాడీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడని తెలిపారు.






మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

# దుబాయ్‌లో జగనన్న పుట్టినరోజు వేడుకలు

## క్రూస్‌లో కుటుంబ వేడుకగా సంబరాలు.. వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ..

**అనంతపురం రూరల్, డిసెంబర్ 21:**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో, జగనన్న పుట్టినరోజు సందర్భంగా దుబాయ్‌లో ఘనంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డెయిరా క్రీక్‌లోని క్రూయిజ్‌లో కుటుంబ వేడుకలా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పార్టీ శ్రేణులను , జగనన్న అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఇటీవల నిర్వహించిన ఐర్లాండ్, లండన్, కువైట్, ఖతర్ సమావేశాల అనుభవాలను గుర్తు చేస్తూ, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా జగనన్నపై ఉన్న ప్రేమ, విశ్వాసం ఒక్కటే అని అన్నారు.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మనందరికీ ఎందుకు ఒక 'భావోద్వేగం' అయ్యారో వివరిస్తూ, అది ఆయన రాజకీయ నాయకుడు కావడం వల్ల కాదు, రాజకీయ కుటుంబం నుంచి రావడం వల్ల కాదు, ఆయన వ్యక్తిత్వం వల్లనే అని స్పష్టం చేశారు. జగనన్నలో ఉన్న ధైర్యం, నిజాయితీ, ప్రజల పట్ల నిబద్ధత, బాధను అర్థం చేసుకునే మనసు — ఈ లక్షణాలే ప్రజలను ఆయన వైపు ఆకర్షించాయని అన్నారు. తనకు వ్యక్తిగతంగా జగనన్నతో జరిగిన కొన్ని అనుభవాలను పంచుకుంటూ, ప్రజలు ఆయనను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారని తెలిపారు.

"జగన్ ఒక పేరు కాదు, జగనన్న ఒక భావోద్వేగం" అని ఆయన పేర్కొన్నారు. ఆ భావోద్వేగం 2019 – 2024 పాలనలో జగనన్న చేసిన పనుల వల్లే ఏర్పడిందన్నారు. ప్రత్యేకంగా కోవిడ్ సమయంలో ప్రజలను ఆదుకున్న తీరు, వందలాది సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనలో తీసుకొచ్చిన సంస్కరణలు — ఇవన్నీ ప్రజల గుండెల్లో జగనన్నకు స్థానం కల్పించాయని చెప్పారు.



అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ప్రజల్లో జగనన్నపై ప్రేమ ఏమాత్రం తగ్గలేదని, ప్రస్తుతం పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, మోసం జరిగిందనే భావన ప్రజల్లో ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు చేసిన తప్పుడు ప్రచారాన్ని కూడా ఆయన తీవ్రంగా విమర్శించారు. 2019 – 22 మధ్య జగనన్న సంక్షేమ పథకాలు అప్పులతోనే జరుగుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంక అవుతుందని ప్రజలను భయపెట్టిన చంద్రబాబు, ఎన్నికలు దగ్గరపడగానే అదే పథకాలను కొనసాగిస్తానని మాట మార్చాడని తెలిపారు. అసలు నిజం ఏమిటంటే — ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం రోజుకు సగటున రూ.500 కోట్ల వరకు అప్పులు తీసుకుంటోంది అని, కేవలం 18 నెలల్లోనే జగనన్న ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకున్న అప్పుల్లో 80 శాతం కంటే ఎక్కువ అప్పులు తీసుకున్నదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో విజన్ గురించి మాట్లాడటం ప్రజలకు ఇప్పుడు పూర్తిగా అర్థమైపోయిందని అన్నారు.

ఎన్ఆర్ఐల పాత్ర గురించి మాట్లాడుతూ, పార్టీకి, ప్రజలకు ఎన్ఆర్ఐలు ఎప్పుడూ అండగా ఉండాలని, తాను వ్యక్తిగతంగా ఎన్ఆర్ఐల గౌరవం, సమస్యలు చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దుబాయ్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు, జగనన్న సంతకం చేసిన ప్రశంసా పత్రాలను అందజేశారు. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడిన దాతలను ఆలూరు సాంబశివారెడ్డి గారు హృదయపూర్వకంగా అభినందించారు. సమావేశాన్ని అద్భుతంగా నిర్వహించిన వైకాపా గల్ఫ్ , దుబాయ్ టీమ్‌ను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. చివరిగా, జగనన్నకు దేవుడు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన మరింత బలంగా ముందుకు సాగాలని ప్రార్థించినట్లు తెలిపారు.వెన్నారై గ్లోబల్ కన్వీనర్ ఆలూరు సాంబశివారెడ్డి కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ , గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, టి డి కృష్ణ సుమన్ రెడ్డి, దుబాయ్ సుధాకర్ రెడ్డి, అక్రమ్, జిలాన్, చక్రవర్తి, తనకల్లు వినోద్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.




కేక్ కోస్తున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

# అధ్యక్షుల నియామకం

(మొదటి పేజి (తరువాయి)

విజయనగరం కు కిమిడి నాగార్జున – ప్రసాదుల వర ప్రసాద్, అమలాపురం కు గుత్తల సాయి– పాలం రాజు, ఏలూరు అధ్యక్షుడిగా బడేటి రాధాక్రిష్ణ – ప్రధాన కార్యదర్శిగా ముత్తారెడ్డి జగ్గవరపు ను నియమించారు. ఇక.. కాకినాడకు జ్యోతుల నవీన్ – పెంకే శ్రీనివాస బాబు, నర్సాపురం కు మంతెన రామరాజు – పితాని మోహన రావు, రాజమండ్రికి బొడ్డు వెంకట రమణ చౌదరి – కాశీ నవీన్ నియమితులయ్యారు. ఇక.. బాపట్ల అధ్యక్షుడిగా సలగల రాజశేఖర్ బాబు – ప్రధాన కార్యద్శిగా నక్కల రాఘవ ను ప్రకటించారు. గుంటూరుకు పిల్లి మాణిక్య రావు – పోతినేని శ్రీనివాస రావు, మచిలీపట్నం కు వీరంగి గురు మూర్తి – గోవు సత్యనారాయణ పేర్లు ఖరారు చేసారు.

నర్సారావుపేట అధ్యక్షుడిగా షేక్ జానే సైదా, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. విజయవాడకు గద్దే అనురాధ – చెన్నుబోయిన చిట్టిబాబు, చిత్తూరుకు షణ్ముగ రెడ్డి– వై సునీల్ కుమార్ చౌదరి, నెల్లూరుకు బీదా రవిచంద్ర– చేదెర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఒంగోలు కు ఉగ్రనరసింహా రెడ్డి– కొటారి నాగేశ్వరరావు, రాజంపేటకు సగవాసి ప్రసాదబాబు – పటాన్ ఖాదర్ ఖాన్, తిరుపతికి పనబాక లక్ష్మీ – డాలర్ దివాకర్ రెడ్డి, అనంతపురంకు పూలా నాగరాజు– జీ శ్రీధర్ చౌదరి, హిందూపురంకు ఎంఎస్ రాజు – హనుమప్ప, కడపకు చదిరిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి – వైఎస్ జిబిఉల్లా, కర్నూలుకు క్రిష్ణమ్మ– పూలా నాగరాజు యాదవ్, నంద్యాల కు గౌరు చరితా రెడ్డి– ఎన్ఎండీ ఫిరోజ్ పేర్లు ప్రకటించారు.

# రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజి (తరువాయి)

ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చుతూ ఇటీవల మోడీ సర్కారు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టింది. మొదటగా మహాత్మా గాంధీ పేరును తొలగించి పూజ్యబాపూజీ పేరు పెట్టాలని ఆలోచించారు. అయితే దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో, పూర్తిగా పథకానికే కొత్త పేరు పెట్టే విధంగా బిల్లును తీసుకొచ్చారు.

పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరి మూడు రోజులు ఈ అంశం పెద్ద వివాదంగా మారింది. పార్లమెంటు లోపలే కాకుండా బయట కూడా కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు ధర్నాలు మరియు నిరసనలతో హోరెత్తించారు. అంతేకాదు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆదివారం కూడా నిరసనలు చేపట్టారు.

గ్రామీణ ప్రాంతాలపై గాంధీకి ఉన్న ప్రేమను గుర్తుచేస్తూ ఆయన పేరుతోనే ఈ పథకాన్ని

# గాండ్ల సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు


**అనంతపురం రూరల్, డిసెంబర్ 21:**
అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా కమిటీ రూపొందించిన 2026 ఆంగ్ల సంవత్సరం నూతన క్యాలెండర్ను వన్ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు ఆదివారం సాయంత్రం స్థానిక గుత్తి రోడ్డులోని ఆ సంఘం కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ రాముడుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెరవల్లి రాము అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం హర్షణీయమన్నారు. గాండ్ల కుల సామాజిక వర్గీయులు విద్యాపరంగా, సంక్షేమ పరంగా అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. లెక్చరర్ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్సై రాముడు, అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిగిచెర్ల నాగరాజు, గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, కోశాధికారి లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు. అనంతరం ముఖ్య సిఐ వెంకటేశ్వర్లు, ఆహ్వానితులు రిటైర్డ్ ఏఎస్ఐ రాముడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.రామాంజనేయులు, మహిళ విభాగం నాయకురాలు లలితమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్రబోస్, మాజీ అధ్యక్షులు రామయ్య, గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి నరసింహుడు, రాష్ట్ర మీడియా సెక్రటరీ కేపీ కుమార్, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# ముగిసిన ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

**గుంటూరు, డిసెంబర్ 21**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న సదుపాయాలను యూనియన్ బ్యాంక్ పెన్షనర్లకు కూడా కల్పించే విధంగా యూనియన్ పనిచేస్తుందని ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ యం యం భాస్కరరావు అన్నారు. గుంటూరులోని విజయం కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఐదు రాష్ట్రాల పెన్షనర్ల 6 వ సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షన్ దారులు వందల సంఖ్యలో ఈసమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని రిసెప్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె ఎల్ రాజు అన్నారు. ఈసమావేశంలో ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఏవి రమణ (హైదరాబాద్ ),జనరల్ సెక్రటరీగా ఎ.కృష్ణారెడ్డి, కోశాధికారిగా మోహన్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. 2026 వ సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, జనరల్ హెడ్ శ్రీనివాసరావు (విజయనగరం), భాస్కర్ రావు,మిస్సప్ప (విశాఖపట్నం)జవహర్,శర్మ (తిరుపతి), జితేంద్ర కుమార్ (విజయనగరం) తదితరులు పాల్గొన్నారు.బెంగళూరు, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,చెన్నై,కర్ణాటక రాష్ట్రాల నుండి 400 మందికి పైగా ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ పాల్గొన్నారు.








# తదుపరి ఎస్ఐఆర్ తెలంగాణలోనే

(మొదటి పేజి (తరువాయి)

ప్రక్రియను ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం షెడ్యూల్ ను నిర్ణీత సమయంలో జారీ చేస్తామని వెల్లడించింది. ఈ క్రమంలో తాజాగా తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ ఉండనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తాజాగా స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో 2025 సెప్టెంబర్ నాటికి సుమారు 3.35 కోట్ల ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లు 1.68 కోట్లు, పురుష ఓటర్లు 1.66 కోట్లు కాగా.. థర్డ్ జెండర్ 2,829 మంది. తెలంగాణలో కూడా దాదాపు ప్రస్తుతం ఉన్న ఓటర్లలో 50 లక్షలకు పైగా ఓట్లు ఎగిరిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.




ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను తొలుత బీహార్ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా నిర్వహించారు. ఈ ప్రక్రియ అక్కడ పూర్తయింది. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలు అయిన ఉత్తరప్రదేశ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్ ఘడ్, గోవా, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లో నిర్వహిస్తామని అక్టోబర్ 27న ప్రధాన ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇక మూడో విడత తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది.

సర్ ప్రక్రియకు కేంద్రం తెలంగాణలో రెండు ప్రతిపక్షాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ రెండు పార్టీలు కేంద్రం ఓట్ల తొలగింపు ప్రక్రియ ఎండగట్టానికి సిద్ధంగా ఉన్నాయి. బిహార్, తమిళనాడు, వెస్ట్ బెంగాల్లో కాంగ్రెస్ హోమ్ గ్రౌండ్ కాదు కాబట్టి, అక్కడ బీజేపీ ప్రతిపక్షంలో ఉండటంతో కాంగ్రెస్ సర్ అడ్డుకోలేక పోయింది. మరి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ. ఇక్కడ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సర్ ప్రక్రియపై ఎలాంటి విధానం అవలంభిస్తారో చూడాలి. అంతేకాదు ప్రభుత్వం ఉద్యోగులు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అయోమయంలో ఉన్నారు. ఎన్నికల సంఘం డ్యూటీలను చేయాలా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలా అనే సందేహంతో ఉన్నారు. సర్ జరిగిన రాష్ట్రాల్లో బీఎల్ఓలు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని ఆరోపణలు కూడా వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో సర్ ప్రక్రియ ఎలా జరుగుతుందో చూడాలి.

ఇప్పటికే వెస్ట్ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన పూర్తైంది. దీనికి అక్కడి రాష్ట్రప్రభుత్వాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఏకంగా ముఖ్యమంత్రులు, అగ్రనేతలే రోడ్లపైకి వచ్చి ర్యాలీలు, ఆందోళనలకు దిగారు. ఆందోళనల మధ్యనే ఈ సర్ ప్రక్రియ ముగిసింది. అటు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారులు ఒత్తిడికి గురైయ్యారు. డూప్లికేట్ ఓట్లను, మరణించిన వారి ఓట్లను ఈ ప్రక్రియ ద్వారా తొలగిస్తున్నారు.

దీని కోసం తెలంగాణలో ఐపీఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయనున్నట్లు తెలిసింది. తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం మూడో విడత కింద ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్) చేపట్టేందుకు ఈ నెలాఖరులోగా షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకటించాక ఆ ప్రక్రియలో భాగమయ్యే అధికారుల బదిలీలపై ఆంక్షలు అమల్లోకి రానుండటంతో ఆలోగా పలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతోపాటు కొన్ని శాఖల కార్యదర్శులను ప్రభుత్వం బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# తొక్కలో సిటీ ఎవడికి కావాలి..

(మొదటి పేజి (తరువాయి)

ఫార్మా కంపెనీలను కూడా సంప్రదిస్తే ప్రత్యామ్నాయ స్థలం చూపిస్తే తరలివెళ్లేందుకు సిద్ధమేనని సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. కామన్ అఫ్లియేటెడ్ ప్లాంట్స్ పెట్టి.. వ్యర్థాలను ఇష్టమొచ్చినట్లు వదిలేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిఘా ఉండేలా పెట్టుకున్నదే ఫార్మా సిటీ అని చెప్పారు. దానికి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కూడా వచ్చిందని అన్నారు. అలా హైదరాబాద్‌లోని ఫార్మా కంపెనీలు మొత్తం ఒకే దగ్గరికి తీసుకెళ్లి ఫార్మా సిటీ కట్టాలని ప్లాన్ చేశామని తెలిపారు. దాని పక్కనే మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేశామని చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని ఏదైనాచేసి అమ్ముకోవాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

పెండింగ్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు బీఆర్ఎస్ హయాంలో నీళ్లిచ్చామని గుర్తుచేశారు. 90 శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును రెండేళ్లుగా ఎందుకు పూర్తిచేయడం లేదని మండిపడ్డారు. దీనిపై ప్రజాక్షేత్రంలో నిలదీద్దామని పార్టీ శ్రేణులకు సూచించారు. చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక పేల్చినోడు పాతాళంలో దాక్కున్నా పట్టుకొస్తామని అన్నారు. తప్పకుండా.. అంతకంతా అనుభవించాల్సిందే అని హెచ్చరించారు. ప్రభుత్వంపై ప్రజలు చాలా ఆగ్రహంగా ఉన్నారని.. అందుకు గ్రామ పంచాయతీ ఎన్నికలే నిదర్శనం అని తెలిపారు.

ఇక మనం మౌనంగా ఉండొద్దని.. ప్రతిపక్షంగా మన బాధ్యతను 100 శాతం నిర్వర్తించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కష్టపడిన వారికి అభినందనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మంచి ఫలితాలను సాధించిందని పేర్కొన్నారు. అధికార పార్టీకి ఉన్న ప్రజా వ్యతిరేకత ఈ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని చెప్పారు. పార్టీని గెలిపించడం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గర్వంతో ఎగిరిపడుతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.

బీఆర్ఎస్ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజు కూడా ఇలాంటి అహంకారపూరిత హింస ప్రయత్నాలు చేయలేదని కేసీఆర్ తెలిపారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలతో ఎలా వ్యవహరించాలో నేర్పుతున్నదని అన్నారు.

పార్టీ నేతలను దూషిస్తూ, పార్టీపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇది మాత్రమే కాంగ్రెస్ ఎజెండాగా కనిపిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఒకే విధంగా ఉన్నారని అన్నారు. పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికలు అయితే బీఆర్ఎస్ పార్టీ సత్తా తెలిసేదన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తెలిసిందన్నారు. గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు జనం బుద్ధి చెప్పారన్నారు. తమ హయాంలో ఎప్పుడూ గర్వంతో వ్యవహరించలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆస్తివిలువ పూర్తిగా తగ్గిందని చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై మళ్లీ న్యాయస్థానాలకు వెళతామని అన్నారు.



పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు

## గుత్తి ఏరియాలో పల్స్ పోలియో విజయవంతం

**గుత్తి, డిసెంబర్ 21:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం గుత్తి మండలంలో విజయవంతమైంది. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు గుత్తి మున్సిపాలిటీలను గుత్తి రైల్వే ఏరియా రైల్వే ఆసుపత్రి రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ కేంద్రాల్లో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలకు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. గుత్తి పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని జక్కలచెరువు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో భాగంగానే గుత్తి మండల పరిధిలోని బస్సునేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పులికొండ కార్యక్రమంలో పాల్గొని గ్రామానికి చెందిన సున్నా నుండి ఐదు సంవత్సరాల పసిపిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గుత్తి ప్రభుత్వాసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ ఎల్లప్ప ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. బేతపల్లి మాముడూరు జక్కలచెరువు కొత్తపేట రాజాపురం గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. మండలంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అని ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఎల్లప్ప తెలిపారు



## పోలియో చుక్కలు వేయించటం మనందరి బాధ్యత

*అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి ..*

**పామిడి, డిసెంబర్ 21:**
ఐదేళ్ళలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించటం మనందరి బాధ్యత అని అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి పేర్కొన్నారు. మండల పరిదిలోని అనుంపల్లి గ్రామంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో బాగంగా ఆదివారం సర్పంచ్ నారాయణస్వామి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజాన్ని అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఐదేళ్ళలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కల పంపిణీ చేపట్టిందన్నారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఐదేళ్ళలోపు ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి పోలియో మహమ్మారిని తరిమికొట్టండని సర్పంచ్ నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఎంపీటీసీ సభ్యులు కాయల మహేష్, ఆరోగ్య అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ నారాయణస్వామి.

## ఎలాంటి ఆధారాలు లేకుండానే సిమ్ విక్రయాలు!

*పామిడిలో అధిక మొత్తానికి విక్రయిస్తున్న సబ్-డీలర్ ..*
*సిమ్ కొనుగోలు చేసినా రీచార్జ్ చేయలేదంటూ మహిళల మండిపాటు ..*

**పామిడి, డిసెంబర్ 21:**
రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచిన పామిడి ఓ మాయా ప్రపంచంగా మారిపోతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో వివిధ కంపెనీల సిమ్‌ల విక్రయం, యాక్టివేషన్‌కు సంబంధించి సబ్-డీలర్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తి ఎలాంటి ఆధారాలు లేకుండానే సిమ్ విక్రయాలు చేస్తూ కొనుగోలుదారుల నుండి అధిక మొత్తంలో డబ్బు దండుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. సిమ్ కొనుగోలు చేసినప్పటికీ సదరు వ్యక్తి రీచార్జ్ చేయలేదంటూ మహిళలు మండిపడుతున్నారు. ఇదివరకు ఇక్కడ నకిలీ ఇన్సూరెన్స్, ఇళ్ళపట్టాలు, రిజిస్టార్ డాక్యుమెంట్స్ చెలామణి అధికంగా ఉండేది. చనిపోయిన వారి పేర్లతో ఉన్న వివిద డాక్యుమెంట్లను సైతం బతికున్న వారి పేరుపై సృష్టించే సిద్ధహస్తులున్న తరణంలో అనేక నకిలీ డాక్యుమెంట్స్ బహిర్గతమైన సంఘటనలు కో-కొల్లలు. ప్రస్తుతం ఎలాంటి ఆధారాలు లేకుండానే మొబైల్ సిమ్‌ల విక్రయాలు జోరందుకున్నాయి. ప్రతి మనిషి మొబైల్ ఫోన్ వాడకం తప్పనిసరి కాగా సిమ్ విక్రయాలు కూడా అధికం అయ్యాయి. ప్రతిఒక్కరూ తమ మొబైల్‌లో రెండేసి సిమ్‌ల వాడకం పరిపాటిగా మారిపోవటంతో కొందరి అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న వివిధ కంపెనీల సిమ్‌ల విక్రయం యాక్టివేషన్‌కు సంబంధించి సబ్-డీలర్, ఇతరులు ఎలాంటి ఆధారాలు లేకుండానే సిమ్‌లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. బెదిరింపులు, దౌర్జన్యాల, నేరాలు, అసాంఘిక కార్యకళాపాలకు పామిడి నిలయంగా మారే ప్రమాదముందన్నది పలువురి వాదన. ఇప్పటికైనా పోలీసులు సంబందిత వివిద కంపెనీల డీలర్లు ఎలాంటి ఆధారాలు లేకుండానే మొబైల్ సిమ్ ల విక్రయాలపై ద ృష్టిని కేంద్రీకరించి పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనావుందని ప్రజలు కోరుతున్నారు.



ఖురాన్ కంఠస్థ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

## ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులకు ఖురాన్ కంఠస్థ పోటీలు

**తాడిపత్రి, డిసెంబర్ 21:**
స్థానిక విజయ నగర్ కాలనీలోని పద్మవాణి హైస్కూల్‌లో ఆదివారం మండలస్థాయి ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులకు ఖురాన్ కంఠస్థ పోటీలను స్కూల్ కరస్పాండెంట్ నాగపీరయ్య ఆధ్యర్యంలో యునైటెడ్ ఫోరమ్ ఖరానిక్ స్టడీస్ వారు నిర్వ హించారు. ఈ పోటీలో దాదాపు వంద మంది ముస్లిం విద్యార్థిని విదార్థులు పాల్గొన్నారు. ఖురాన్ కంఠస్థ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా గుత్తికి చెందిన మౌళాన మహమ్మద్ అబ్దుల్ హక్, మౌళాన రిజ్వాన్ రషాది, అనంతపురానికి చెందిన మౌళాన రషీద్ అహ్మద్ పాల్గొన్నారు. 3 సంవత్సరాల నుంచి, 5 ంవత్సరాలవారిని గ్రూప్ ఎ గాను, 6 నుంచి 8 సంవత్సరాల వారిని బి గ్రూప్ గాను, 9 సంవత్సరాల నుంచి 12 సంవతత్సరాల వారిని సి గ్రూప్‌గా విభజించి ప్రతి గ్రూప్ నుండి ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రకటించారు. పోటీలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, మెడల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహబూబ్ భాష అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు హాజరై వారి పిల్లల ఖురాన్ సూరాలను విని, ఆనందించి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఖురాన్ కంఠస్థ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి యునైటెడ్ ఫోరమ్ ఖురాన్ స్టడీస్ వారు బహుమతులను అందజేసి విద్యార్థులను ప్రోత్సహించారు . జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు క్వార్టర్ ఫైనల్స్ ను ఈనెల 28న అనంతపురంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్య క్రమంలో ఉర్దూ ఉపాధ్యాయురాలు వై.ఫరీద, హిందీ ఉపాధ్యాయురాలు ఎస్. ఫరీద, అబ్దుల్ అహీమ్ పాల్గొన్నారు.



ఖురాన్ కంఠస్థ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

# హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

**కులమతవర్గ విభేదాలను విడనాడితేనే సనాతన ధర్మం వర్ధిల్లుతుంది..**
**యోగాంబిక దత్త పీఠం శివానందపురి మాతాజీ ..**

**గుత్తి, డిసెంబర్ 21:**
భారతదేశంలో అంతరించిపోతున్న హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని అందుకు సమాజంలో కుల మత వర్గ విభేదాలు లేకుండా చూసుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని, తద్వారా సనాతన ధర్మం పరిరక్షించబడుతుందని ప్రముఖ హిందూ ధర్మ పరిరక్షణ ప్రసంగికురాలు యోగాంబిక దత్త పీఠం శివానందపురి మాతాజీ పేర్కొన్నారు. ఆదివారం గుత్తి పట్టణంలోని ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివానందపురి మాతాజీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లక్ష్మణ్, సురేష్ కొచ్చాడిన్ ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందూ మతం మరియు హిందూ ధర్మం ప్రమాదంలో పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులైన ప్రతి ఒక్కరి పైన ఉందని వారు పేర్కొన్నారు. గడప లోపలే కులం గడప దాటితే అందరం హిందువులం అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ సమాజంలో కులం మతం వర్గం విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తద్వారానే సనాతన ధర్మం సమాజంలో వర్ధిల్లుతుందని వారు పేర్కొన్నారు. అలనాడు హిందూమతంలోని కొందరు ఇతర మతస్తులతోనూ ఇతర ప్రాంతాల నుండి ఈ భారతదేశాన్ని పరిపాలించాలని ఇతర మతస్తులతో లాలూచీపడి హిందూ ధర్మ పరీక్షకులుగా ఉన్న వారిని భారతదేశాన్ని రక్షించుకోవడానికి పోరాటం చేస్తున్న వారిని పట్టించి బానిసత్వాన్ని పోషించారన్నారు. తద్వారా భారతదేశంలో హిందూ మతం ప్రమాదంలో పడిందని హిందూ ధర్మానికి రక్షణ కరువైందని అందులో భాగంగానే దేవాల కు గుడులకు కనీస రక్షణ కరువైందన్నాడు. మనిషిని మనిషినిగా చూసే సమాజ స్థాపనకు హిందూధర్మం వేదిక కావాల్సిన అవసరం ఉందని అందుకు అందరూ అసమానతలను రూపుమాపటానికి తమ వంతు బాధ్యత పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టడానికి చెందిన హిందూ ధర్మ పరిరక్షణ నాయకులు నిర్వాహన కమిటీ సభ్యులు శంకర్ నారాయణ ఆముదాల గిరిధర్ ఇసికాల గోపాల్ చింతపండు రమణ మంజునాథ్ కృష్ణయ్య, రామకృష్ణ, పలువురు హిందూ ధర్మ పరిరక్షణ సమితి నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భక్తులకు అనుగ్రహభాషణం చేస్తున్న శివానంద పురి మాతాజీ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా




కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు . కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన హిందువులు

# రాబోవు ఎన్నికల్లో వైసీపీదే విజయం

**మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి..**
**ఘనంగా జగన్ జన్మదినోత్సవ వేడుకలు ..**
**వైసీపీ నేత పెమ్మక చెన్నకేశవరెడ్డి..**

**పామిడి, డిసెంబర్ 21:**
రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయం సాదించి జగన్మోహనరెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడుతారని వైసీపీ జిల్లా అర్గనైజింగ్ సెక్రెటరీ, గుత్తి మార్కెటుయార్డు మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురష్కరించుకుని ఆదివారం ఆపార్టీ శ్రేణులు పెద్దఎత్తున బాణాసంచా పేలుస్తూ వైఎస్ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాలు ఆర్థికాభివ ృద్ధిని సాధించేందుకు ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తద్వారా ఆయన పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని విమర్శించారు. విజన్ అంటే మనిషి అభివ ృద్ధికి బాట ఓ పిల్లాడి 20 ఏళ్ళ భవిష్యత్తుకు వేసే అడుగులే విజన్ ఆ విజన్‌కు ఇదివరకే జగన్మోహనరెడ్డి ప్రభుత్వం బాటలు వేసిందని ప్రభుత్వ బడులను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్చారన్నారు. గ్రామస్వరాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలను కల్పించి వాలంటరీల ద్వారా అన్ని సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల దరికి చేర్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహనరెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆయనకు దేవుడిని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యకులు సల్లావుద్దీన్, తుల్లాభాయ్, మండల ఉపాధ్యక్షులు నీలూరు హరినాథరెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యకులు మునగల రంగనాయకులు, అనుంపల్లి సర్పంచ్ నారాయణస్వామి, నాయకులు పామిడి సూరి, మహేశ్వరరెడ్డి, మీసాల రామచంద్ర, పి.కొండాపురం నరసింహ, ఖాసీం, గజరాంపల్లి దేవేంద్ర, వంకారాజుకాల్వ తలారి నరసింహ, గౌస్ అబూ సాలేహ, రజాక్, కొడవండ్ల రామంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ శ్రేణులు



జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవం కేకు కట్ చేస్తున్న దృశ్యం

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**గుత్తి, డిసెంబర్ 21:**
గుత్తి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. గుత్తి, గుత్తి అర్ఎస్, వేర్వేరు ప్రాంతాల్లోనూ ఆ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గుత్తి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహం దగ్గర ఘనంగా జననేత జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. గుత్తి టౌన్, గుత్తి ఆర్,యస్‌లో వైస్సార్ విగ్రహాల వద్దు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఎస్సీసెల్ కన్వీనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో స్వీట్ సేవియర్ అనాథ ఆశ్రమంలో కేక్ కోసి అన్నదానం నిర్వహించారు. గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశానేజ సత్రం మిట వద్ద ఉన్న శివాలయంలో జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కప్పల బండ మధుసూదన్ రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, సివి రంగారెడ్డి , వైయస్సార్ సిపి యువ నాయకులు మహమ్మద్ షఫీ, మల్లయ్య యాదవ్, రంగస్వామి, మండల కన్వీనర్ గంగరాజు, మాజీ కన్వీనర్లు, ఎంపీపీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బిందె వరలక్ష్మి, గురు ప్రసాద్ యాదవ్, కౌన్సిలర్ వరదరాజులు, సీనియర్ నాయకులు భీమ లింగప్ప, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు, కమిటీ మెంబర్లు, మహిళా నాయకురాలు, పార్టీ సీనియర్ నాయకులు, గుత్తి టౌన్ , మండల పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు




జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**గుత్తి, డిసెంబర్ 21:**
సిపిఐలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందిన మాబ్బి కుటుంబానికి ఆదివారం నాయకులు 9000 రూపాయలు ఆర్థిక సాయం అందించి తమ ఉదాహరణ చాటుకున్నారు .సీపీఐ గుత్తి,మండల మహిళా సమైక్య నాయకురాలు మాబ్బి నవంబర్ నెలలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం 40 రోజుల చాలిస్మ దిన కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా సీపీఐ మండల మరియు.పట్టణ పార్టీ ఆధ్వర్యంలో 9000 రూపాయలు మాబ్బి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్ బాబు, మండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజుయాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, మండల సహాయ కార్యదర్శిలు మధుసుధన్, నరసింహయ్య, సీపీఎం నాయకులు మల్లికార్జున, సీనియర్ నాయకులు డ్యానీయల్, టియం. బాషా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ రాజు

## సజ్జలదిన్నెలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**యాడికి, డిసెంబర్ 21:**
తాడపత్రి రూరల్ పరిధిలోని సజ్జలదిన్నె గ్రామంలో ఆదివారం వైసిపి పార్టీ వ్యవస్థాపకుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ ఆధ్వర్యం లో సజ్జలదిన్నె గ్రామంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, స్టేట్ బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ సజ్జలదిన్నె రాజు. నడిపి రంగడు, గుండన్న, సుబ్బారాయుడు, సాంబశివారెడ్డి,వేణుగోపాల్ రెడ్డి, ఓబులేసు, రంగనాథ,ఆంజనేయులు మౌల, ఆది, చాంద్ రంగయ్య, సాయి వైసిపి నాయకులు కార్యకర్తలు వైయస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఫయాజ్ బాషా

## ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**తాడిపత్రి, డిసెంబర్ 21:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆశాజ్యోతి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఫయాజ్ బాషా ట్రస్ట్ చేర్మన్ హీరాపురం ఫయాజ్ బాషా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హీరాపురం ఫయాజ్ బాషా భారీ కేక్ కట్ చేసి, వైకాపా అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా 3వ వార్డు ఇన్ ఛార్జ్ రియాజ్,4వ వార్డ్ ఇన్ ఛార్జ్ షబ్బీర్, అత్తర్ వలి, షఫీ, చవ్వ రాజశేఖర్ రెడ్డి, షేక్ష, జాఫర్, చిట్టి, ఖాజా, షాషావలి, నూర్, పీర్, గౌస్ పీర్ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 21:**
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ, నార్పల మండల పాస్టర్స్, అనంతపురం రూరల్ పాస్టర్స్ s, రాయలసీమ పాస్టర్స్ అసోసియేషన్‌కి అందించారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు క్రైస్తవులకు, సబ్సిడీ లోన్స్, జెరూసలేం యాత్ర సబ్సిడీ, చర్చి నిర్మాణాలకు నిధులు ఇస్తున్నాడని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి చంద్రబాబు వర్తింప చేస్తారని తెలిపారు. ఈ బట్టలు స్పాన్సర్ చేసిన ఉమర్, థామస్, మధు రాయల్, లైఫ్ మినిస్ట్రీస్ వారు అందించారని తెలిపారు. పాస్టర్స్‌కు పాస్టరమ్మలకు దాదాపుగా 250 మందికి వస్త్రాలను పంపిణీ చేశారు.



పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న స్వామిదాస్



జగన్ జన్మదిన వేడుకలు జరుపుకొంటున్న నాయకులు

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**అగళి, డిసెంబర్ 21:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అగళి మండల కేంద్రంలో పార్టీ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మహేంద్రప్ప, వైసీపీ యువ నాయకుడు కోడిపల్లి కామరాజు, మండలంలోని వైసిపి సర్పంచులు నాయకులు నటరాజు, ముద్దరాజు, రామక ృష?ప్ప,క ృష?ప్ప, వెంకటస్వామి, సతీశ్, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలందరూ చేరి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.



పోలియో చుక్కలు వేస్తున్న కన్వీనర్ నాగరాజు

## చిన్నారులకు పోలియో చుక్కలు

**రోళ్ల, డిసెంబర్ 21 :**
పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మడకశిర మండల పార్టీ కన్వీనర్ నాగరాజు తెలిపారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు డాక్టర్ వినోద్ కుమార్ నాయకులు నారాయణ గౌడ్ వైస్ సర్పంచ్ నరసన్న పంచాయతీ అధ్యక్షుడు కదిరి నరసింహప్ప బూత్ ఇంచార్జ్ రామలింగప్ప పాల్గొన్నారు.

## జి జి హాట్టి అంగన్వాడి హెల్పర్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**రోళ్ల, డిసెంబర్ 21 :**
మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రోళ్ల మండలంలో జి జి హాట్టి గ్రామంలో ఖాళీగా ఉన్నా అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు అర్హులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఓ నాగమల్లేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఖాళీ పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ కే.లీలావతి కోరారు. మండలంలోని జి జి హాట్టి గ్రామం లో సహాయకురాలు పోస్ట్ కు జనరల్ కేటగిరీకి చెందిన అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

***బత్తలపల్లి ఐసిడిఎస్ పరిధిలో ఖాళీలు .. 30 వరకు గడువు.. సిడిపిఓ సరస్వతి ..***

**బత్తలపల్లి, డిసెంబర్ 21:**
బత్తలపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్త, సహాయకురాలు పోస్టుల భర్తీకి అర్హులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఓ సరస్వతి ఓ ప్రకటనలో తెలిపారు.



బత్తలపల్లి,తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మండలంలోని యర్రాయపల్లి గ్రామంలోని సెంటర్ కు అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు ఓసి కేటగిరీకి చెందిన అర్హులైన వారు, తాడిమరి మండలంలోని దాడితోట 4వ సెంటర్కు సహాయకురాలు పోస్టుకు ఎస్సీ కేటగిరి చెందిన అర్హులైన వారు, ముదిగుబ్బ మండలంలోని ముదిగుబ్బ 1వ సెంటర్కు సహాయకరాలు పోస్ట్ కు పీహెచ్ క్యాటగిరి చెందిన అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే మహిళలు స్థానికులై ఉండి, పదవ తరగతి పాస్ అయ్యి, 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ఈ పోస్టులకు ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. పూర్తి వివరాలకు బత్తలపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమం

***జడ్పిటిసి ఉమేష్..***

**అగళి, డిసెంబర్ 21:**
మండల కేంద్రంలో పల్స్ పోలియో వాక్సినేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఆదివారం జడ్పిటిసి ఉమేశ్ చార్,తో పాటు ఆర్ఎంపీ డాక్టర్ గోవిందరాజు తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. అనంతరం అక్కడకు వచ్చిన తల్లులకు పోలియో చుక్కలు వేయించకపోతే కలుగు దుష్పరిణామాలు ప్రయోజనాల గురించి తెలియజేసి బాల్య వివాహాలు జరగకూడదని,అలానే విషజ్వరాల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా గరకోశ క్యాన్సర్ రాకుండా అరికట్టడానికి (హెచ్పివి) వ్యాక్సిన్ పిహెచ్సి యందు అందుబాటులోకి రాబోతోంది దానిని సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మిద్దాం అని తెలియజేశారు.



చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న జడ్పిటిసి ఉమేష్,డాక్టర్ గోవిందరాజు

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అమరాపురం, డిసెంబర్ 21:**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అమరాపురం వైయస్సార్ సర్కిల్లో వైయస్ఆర్సీపీ శ్రేణులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నారాయణ, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉపార్లపల్లి శివన్న, మాజీ సర్పంచ్ ప్రసాద్, ఎంపీటీసీ హనుమంతరాయ, ఎంపీటీసీ నాగభూషణ్ పాల్గొన్నారు.
రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, వ్యవసాయ తోటలో వాగేష్ అధ్యక్షతన



ఒక్ కట్ చేసి స్వీట్లు నాయకులకు కార్యకర్తలకు అందజేస్తున్న సంయుక్త కార్యదర్శి వాగేష్



రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగేష్ వ్యవసాయ తోటలో జగన్మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు జరుపుకుంటున్న నాయకులు

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ సిద్దేశ్వర, మాజీ సర్పంచ్ జోగేంద్ర, ఎంపీటీసీ ధనుంజయ, హేమావతి, నిద్ర గట్ట, కె. శివరం, బసవన్నపల్లి , పేలుబండ, తమదేపల్లి, వి. అగ్రహారం, వలస, వీరాపురం, నాగోనపల్లి, దేవగానపల్లి గ్రామాలలో సీనియర్ నాయకులు నరసింహమూర్తి, నటరాజ్, రవి, సదానంద గౌడ, జితేంద్ర, మోహన్, గోవిందరాయ, ఆటో తిప్పయ్య, వీరాపురం సురేష్ చిట్టనడు కు రాజేష్, జె.కె. నరసింహమూర్తి, నిద్ర గట్ట విమలాక్షి ,మద్దనకుంట మీనాక్షి ,ఎన్జీరప్ప, మూర్తి, ఇషాక్, నబిరుసుల్లా, నాయకులు కార్యకర్తలు కలిసి జరుపుకున్నారు.



రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం. నాగోనపల్లిలో కేక్ కట్ చేస్తున్న చంద్రశేఖర్ యాదవ్, నారాయణ గౌడ్ ,సదానంద్ గౌడ్

# అమరాపురంలో అంబరాన్నంటిన సంబరాలు

## హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియామకం.. బాణసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ..

**అమరాపురం, డిసెంబర్ 21:**
ఎల్లప్పుడూ నమ్ముకున్న వారికి, ఇచ్చిన పదవికి న్యాయం చేసే చిత్తశుద్ధి గల ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడంతో మడకశిరాలు తెలుగు తమ్ముళు సంబరాల్లో మునిగితేలారు. అమరాపురం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోపెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కష్టాన్ని నమ్ముకుని, నమ్ముకున్న వారికి అండగా ఉంటూ ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ అంచెలంచలుగా ఎదిగిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అంటూ నినాదాలు చేశారు. ఏ పదవి ఇచ్చినా పదవికి న్యాయం చేయడంతో పాటు ప్రజలకు సేవ చేసే గొప్ప గొప్ప గుణమున్న నాయకుడని పార్టీ అధిష్టానం



అమరాపురం బస్టాండ్ ప్రాంతంలో సంబరాలు జరుపుకుంటున్న నేతలు

గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టారని కొనియాడారు. టీటీడీ పాలకమండలి సభ్యులుగా, ఎమ్మెల్యేగా, ప్రస్తుతం పార్టీ జిల్లా అధ్యక్షులుగా మడకశిర ను అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసే సమర్థవంతమైన గొప్ప నాయకుడిగా పేరు సంపాదించుకున్నారని అమరాపురం మండలయ అభివృద్ధి బాటలో తీసుకొని వెళుతున్నట్లు ప్రజలు వారి సంతోషాన్ని సంబరాల రూపంలో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, మండల కన్వీనర్ దేవగానపల్లి క ృష?మూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ మండల్ కన్వీనర్ శివ రుద్రప్ప, జెడ్. పి. టి. సి. స్వారక్క నరసింహమూర్తి, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు హనుమంతు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, చిట్టనడుకు మహాలింగప్ప వలస నిరంజన్,మద్దనకుంట రవి, రఘు, హల్కూర్ హేమరాజు, మాజీ డీలర్ సీనప్ప, కాచికుంట డీలర్ నాగరాజు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న తెలుగు తమ్ముళ్లు.

# నాగోనపల్లిలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అమరాపురం, డిసెంబర్ 21:**

అమరాపురం మండలం తమ్మడే పల్లి పంచాయతీ నాగోనపల్లి గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ ఎంపీటీసీ నారాయణప్ప మరియు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వై కాపా నాయకులు కార్యకర్తలు కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విచ్చేసిన వారికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరిజమ్మ సదానంద గౌడ్, ఎంపీటీసీలు రంజిత్, నారాయణ, తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు శివకుమార్,మాజీ ఒక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ ఈరకే తప్ప, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, ఈర లింగప్ప, ప్రేమ్ కుమార్, వెంకటస్వామి, మహేష్, రవికుమార్, మూర?నప్ప తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా నాగోనపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# పురం పార్లమెంట్ అధ్యక్షులుగా రాజు నియామకం పట్ల హర్షం

## అగళి మండల నాయకులు..

**అగళి, డిసెంబర్ 21:**
హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మడకశిర శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు యువ నాయకులు ఎమ్మెస్ రాజును నియమించడం పట్ల మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెస్ రాజు నియమకాన్ని స్వాగతిస్తూ అగళి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి, జడ్పీటీసీ ఉమేష్,సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు, మాజీ ఎంపీపీ లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, డైరెక్టర్లు, సర్పంచులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీ లు తెలుగు దేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసారు. అనంతరం సంబరాలు చేసుకుంటూ ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొంటూ టపాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెస్ రాజు యొక్క సమర్థవంతమైన నాయకత్వంలో హిందూపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు శాసనసభ నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్న సంపూర్ణ విశ్వాసం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇప్పటివరకు మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గానికి జిల్లా అధ్యక్ష పదవి కేటాయించిన



సంబరాలు జరుపుకుంటున్న మండల టిడిపి నాయకులు కార్యకర్తలు

దాఖలాలు లేవన్నారు. ,ప్రస్తుతం పార్టీ అధిష్టానం మడకశిర నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎమ్మెస్ రాజును జిల్లా అధ్యక్షులుగా నియమించడం ద్వారా మడకశిర నియోజకవర్గ ప్రజలను గౌరవించినట్టయిందన్నారు. నియోజకవర్గ ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరి తరపున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి ఎమ్మెస్ రాజు వెంట ఎల్లప్పుడూ ఉండి ముందుకు నడిపిస్తున్న మడకశిర నియోజకవర్గ ప్రియతమ నాయకులు మాజీ మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.



మాల్యవంతం గ్రామంలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి అరుణ్ కుమార్

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

**బత్తలపల్లి, డిసెంబర్ 21:**
ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా వారి భవిష్యత్తును కాపాడవచ్చునని, అందరూ కలిసి సమాజం నుండి పోలియో మహమ్మారిని తరిమేయాలని బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్, విషు?వర్ధన్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యాక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ పోలియో బారిన పడి చిన్నారులు వికలాంగులుగా మారుతున్నారన్నారు. క్రమం తప్పకుండా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలన్నారు. ఇందు కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రతి పోలింగ్ బూత్లోనూ, బడి, గుడి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పోలియో చుక్కలు వేసే ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణాల్లో ఉన్న వారి సౌకర్యార్థం కూడలిలోనూ, మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేసే సదుపాయం కల్పించామన్నారు. 22, 23 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. అంతకు ముందు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి వివరాలు సేకరించారు. మండలంలో 3,753 మంది చిన్నారులుండగా వారిలో 3.679 మందికి పోలియో చుక్కలు వేసి 98.5 శాతం నమోదైందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ లు అశ్వర్థనారాయణ, గౌరమ్మ ఎఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, ఆశావర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వీరాపురంలో నాయకులకు సన్మానం చేస్తున్న దృశ్యం

## వీరాపురంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అమరాపురం, డిసెంబర్ 21:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో ఆదివారం రాత్రి అమరాపురం ఉప సర్పంచ్ సిద్దేశ్వర, వైకాపా సీనియర్ నాయకులు వార్డు సభ్యులు సీనప్ప, హనుమంతరాయ తదితర నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ వాగేష్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సర్పంచ్ వాగేష్ కు, ఎంపీటీసీ ధనుంజయ, నాయకులు ఎంజీరప్ప తదితర నాయకులకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. విచ్చేసిన వారికి విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్ సిద్దేశ్వర, వార్డ్ సభ్యులు సీనప్ప, సురేష్, హనుమంతరాయ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి అందజేస్తున్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ కార్యకర్తలకు స్వీట్లు

## ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

***కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు***
***సంక్షేమ సారధికి నీరాజనాలు***

**బత్తలపల్లి, డిసెంబర్ 21:**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం బత్తలపల్లి మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగాయి. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పాలనను అందించిన ప్రజా నాయకుడికి నీరాజనాలు పలుకుతూ పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సహాయ కార్యదర్శి కమతం ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, నియోజవర్గ కల్చరల్ విభాగ అధ్యక్షుడు షరాబ్ యోగానంద ఆచారి, మాజీ కన్వీనర్ బయపరెడ్డి, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందఠరేగా నాయకులు మాట్లాడుతూ కుల, మత,వర్గ,రాజకీయల అతీతంగా సంక్షేమాన్ని అందరికీ ప్రతి ఇంటికి ప్రతి గడపకు అందజేసి అభివ ృద్ధి అంటే ఇలా ఉంటుందని ఆంధ్రప్రదేశ్లో సుపరిపాలన ఇచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పలువురు వ్యాఖ్యానించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలపడుతుందని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని చెప్పారు. 2029లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయడమే తమ ముందున్న ఏకైక లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నరసింహులు, షేక్ షాషు, నడిమింటి షేక్షావలి, బోయ సాంబ, ఈడుగా కాశప్ప, బెల్ల పెద్దయ్య, అక్కిం దామోదర్, గుర్రం నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపి, రాంభూపాల్ రెడ్డి, వెంకట రంగారెడ్డి, కొండారుపల్లి ఈశ్వరయ్య, సంద్రా రామక ృష?, వక్కల శంకరయ్య, టైలర్ బాబా, దినేష్ కుమార్ రెడ్డి, మాల గుండ్ల శ్రీనివాసులు, బిల్లే సూరి, చెడుపోతల రామక ృష?, గవల రమేష్, బొంతల ఈశ్వరయ్య, అక్కిం ముసలప్ప, మంజుల రమణ, అజయ్, కప్పల నాగన్న,వెంకట్, దివాకర్ రెడ్డి, డ్రైవర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



బత్తలపల్లి కూడలిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు






పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మెట్రు రామాంజనేయులు. అంగన్వాడీ కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య. చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ సుజాత. పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప






బసలదొడ్డిలో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున. చిన్నతుంబళంలో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నాయకులు. హెచ్ మురవణిలో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నాయకులు. చిన్నకడబూరులో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నాయకులు

# చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

### టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి..

**పెద్దకడబూరు, డిసెంబర్ 21 :**
చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయింది. పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీటీసీ సుజాత, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మెట్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, బూత్ కమిటీ కన్వీనర్ తలారి అంజీ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బసలదొడ్డిలో టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, చిన్నకడబూరులో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, చిన్నతుంబళంలో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, మాల శివ, మాజీ ఎంపీటీసీ కేపీ యల్లప్ప, మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్, వైసీపీ నాయకులు చిన్న వీరేష్, హెచ్ మురవణిలో టీడీపీ గ్రామ అధ్యక్షులు సొంటెన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, బూత్ ఇన్ చార్జ్ దుమ్మల శివ, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, బూత్ ఇన్ చార్జ్ మురళీ కృష్? పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. బాపులదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి, గవిగట్టులో గ్రామ సర్పంచ్ నాగరాజు, హనుమాపురంలో టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, గంగులపాడులో వైసీపీ యువనేత రమేష్, బాషా, దొడ్డిమేకలలో టీడీపీ నాయకులు నరసింహారెడ్డి, అయ్యప్ప, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, వైసీపీ నాయకులు మూకిరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పిల్లలకు అవిటితనం దరికి రాకుండా పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారులు ఫిరదౌస్, కేజియా, సీహెచ్ఓ ఆదినారాయణ, సూపర్ వైజర్ కిషోర్ పర్యవేక్షించారు. మండలంలోని వివిధ గ్రామాలలో 8325 మంది చిన్నారులకుగాను 7908 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు, పల్స్ పోలియో కార్యక్రమంలో 95 శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మిగిలిన పిల్లలకు ఈ నెల 22, 23 తారీఖులలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, టీడీపీ నాయకులు గుమ్మల ఆశన్న, దేవసహాయం, చిన్నతుంబళం సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, చిన్నతుంబళం టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయం - 2లో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి




ఆరోగ్య ఉప కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న సొసైటీ ఛైర్మన్ మీసేవ ఆంజనేయులు
పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న మాజీ ఎంపీటీసీ కేపీ యల్లప్ప




పీకలబెట్టలో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నేత తోవి ఈరన్న.
చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నాయకులు.






హనుమాపురంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నేత బీపీ ఈరన్న. జాలవాడిలో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నేత ముక్కన్న. బాపులదొడ్డిలో పోలియో చుక్కలు వేస్తున్న టీడీపీ నేత నర్సిరెడ్డి. గవిగట్టులో పోలియో చుక్కలు వేస్తున్న గ్రామ సర్పంచ్

# జగన్ పుట్టినరోజు సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

### వైఎస్సార్‌సీపీ నాయకులు ..

**శ్రీశైలం, డిసెంబర్ 21:**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం టౌన్ ప్రెసిడెంట్ సిహెచ్.పుల్లయ్య ఆధ్వర్యంలో శ్రీశైలంలోని హటకేశ్వరం వద్ద ఉన్న గిరిజన గూడెంలోని గిరిజన కుటుంబాలకు దుప్పట్లు , పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం వైయస్సార్సీపి పార్టీ నాయకులు, మహిళానాయకురాళ్లు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



గిరిజన గూడెంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



గిరిజన గూడెంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం






శ్రీశైలంలోని అటకేశ్వరం గిరిజన గూడెంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న వైకాపా నేతలు

# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించాలి

### జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం ..

**పెద్దకడబూరు, డిసెంబర్ 21 :**
క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో రాణించాలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి హితవు పలికారు. ఆదివారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. క్రీడాకారులు ఆటలో పంతానికి పోకుండా క్రీడా నిబంధనలకు లోబడి వ్యవహరించాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన ప్రథమ జట్టుకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రూ. 20,016, ద్వితీయ జట్టుకు వైసీపీ యువజన విభాగం తాలూకా అధ్యక్షులు నరవ రాజశేఖర్ రెడ్డి రూ. 10,016, తృతీయ జట్టుకు వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు యల్లప్ప రూ. 5,016 నగదును అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, విజేంద్ర రెడ్డి, బ్రహ్మయ్య ఆచారి, లక్ష్మన్న, కడబూరి, బాపురం హనుమంతరెడ్డి, ఆర్గనైజర్లు సునిల్, అజయ్, దేవరాజు, యువరాజు, విజయ్, వార్నర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వైసీపీ నాయకులు



వైసీపీ నాయకులను సన్మానించిన దృశ్యం

## మల్లన్న అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం

**శ్రీశైలం, డిసెంబర్ 21:**
శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల నిత్య అన్నప్రసాద పథకానికి హైదరాబాదుకు చెందిన కే.నాగవెంకటేశ్వరరావు లక్ష 116 రూపాయలు విరాళంగా అందించారు ఈ విరాళాన్ని ఆలయ అధికారులు స్వీకరించి దాతకు స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలు ఇచ్చి ప్రోత్సహించారు.



విరాళాన్ని ఆలయ అధికారులకు అందిస్తున్న భక్తుడు

# వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా తలారి సీతారాముడు

**బద్వేల్, డిసెంబర్ 21:**
ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా అనంతపురం జిల్లా. గార్లదిన్నె మండలం సిరివరం రెవిన్యూ గ్రామం కు చెందిన తలారి సీతారాముడు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య ఒక ప్రకటన లో తెలిపారు. రెవిన్యూ శాఖలో పనిచేసే గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ల సమస్యలపై అవగాహన కలిగి ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే జీ.వో.లను అవగతం చేసుకుంటూ చైతన్యంతో వీఆర్ఏ ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ అసోసియేషన్ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. స్థానిక సమస్యలతోపాటు ఇప్పటికే ఉన్న ప్రభుత్వ జీ.వో.లు సక్రమంగా అమలు చేసేందుకు అధికారులతో కలిసి కృషి చేయాలని తెలిపారు, ప్రస్తుతం విఆర్ఏ లు ఎంతో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వీరికి అసోసియేషన్ తరపున అండగా నిడబడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రతి సమస్య ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.




భూపేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు

# భూపేష్ రెడ్డికి శుభాకాంక్షలు

### డీసీసీబీ చైర్మన్ మంచూరు

**బద్వేల్, డిసెంబర్ 21 :**
కడప జిల్లా పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి నియామకమైన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ భూపేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతికి చేరుకొని ప్రజాసేవకు కంకణబద్ధులై పనిచేస్తారని వారు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. అంకిత భావం, నిబద్ధత, క్రమశిక్షణ, కార్యకర్తలకు అండగా ఉండే నైజం కలిగిన భూపేష్కు ఈ పదవి అప్పజెప్పడం పార్టీలో శ్రమించే వారికి ప్రాధాన్యత లభిస్తుందనడానికి ఇదే తార్కానమని వారు గుర్తు చేశారు.
అలాగే కడప జిల్లా అభివృద్ధితోపాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని రాబోయే రోజుల్లో మరెన్నో పదవులను అలంకరించాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు.


పిల్లలకు పల్స్ పోలియో వేస్తున్న వెంకటరమణ, తదితరులు

# వాడవాడలా పల్స్ పోలియో

**రామకుప్పం, డిసెంబర్ 21:**
మండలంలో వాడవాడల పల్స్ పోలియో కార్యక్రమం కూటమినేతలు, వైద్య సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఐదు సంవత్సరాల లోపల ఉన్న చిన్నారులకు రెండు చుక్కల పల్స్ పోలియోను వేయించారు. అన్నవైకల్యం, ఇతర ఆరోగ్య సమస్యలను నిర్మూలించేందుకు పల్స్ పోలియో ప్రతి ఒక్కరు చిన్న పిల్లలకు వేయించాలని నేతలు, వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, సీతాపతి శ్రీనివాసరెడ్డి, రామ్మూర్తి, విశ్వనాథ్, రఫీ, పట్రా సత్తి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రి, ఆదిల్ ,నిసార్ తదితరులు పాల్గొన్నారు .

# జిల్లా స్థాయికి షూటింగ్ బాల్ జట్లు ఎంపిక

**రామకుప్పం, డిసెంబర్ 21:**
అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బాలుర, బాలికల జట్లు జిల్లాస్థాయి షూటింగ్ బాల్కు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మహేష్ ,ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందరేగా ఈనెల 25, 26 తేదీన ప్రకాశం జిల్లా పారేడు జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి షూటింగ్ పాల్ పోటీల్లో బాలుర, బాలికలు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ జబీర్ ,స్వాతి, వేణుగోపాల్ ,సబిత, సంధ్య రెడ్డి రామ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జిల్లా స్థాయికి ఎంపికైన షూటింగ్ బాల్ జట్టు

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ..

**బద్వేల్, డిసెంబర్ 21:**
పోరుమామిళ్ల పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగృహం నుండి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు వేలాది మంది కార్యకర్తలతో బాణాసంచా పేలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన రక్తదానం చేశారు. ఆసుపత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం వేలాదిమంది కార్యకర్తలకు అన్నదానం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో చెప్పిన హామీల ప్రకారం ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు డి బి టి ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందించాడన్నారు. ప్రజలకు వారి గ్రామాల్లోనే సేవలు అందించాలని ఉద్దేశంతో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాడన్నారు. తాను ప్రాణం పోయే వరకు వైయస్సార్ కుటుంబంతోనే ఉంటానన్నారు.


మాట్లాడుతున్న నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

తాను పార్టీ మారుతున్నాననే ప్రచారాలు నమ్మవద్దన్నారు. కొందరు దుష్ట శక్తులు ఉండటం వల్ల చిన్న చిన్న కష్టాలు వచ్చాయని, అవి త్వరలో తీరి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి , ఎంపీ అవినాష్ రెడ్డి గట్టి నమ్మకాన్ని ఇచ్చారని కార్యకర్తలు అధైర్య పడవద్దు అని పార్టీ బలోపేతానికి కలసికట్టుగా కృషి చేద్దామన్నారు. 2029 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేసుకోవడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేల మంది కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న కార్యకర్తను పరామర్శిస్తున్న నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి . అన్నదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

# ఉత్పత్తివారి పల్లె హైరిస్క్ ఏరియాలో పర్యటన

### రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న..

**బద్వేల్, డిసెంబర్ 21:**
బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొంగలవీడు సచివాలయం పరిధిలోని ఉత్పత్తివారి పల్లెలో బొగ్గులు కాలలెస్తున్న హైరిస్క్ గ్రూపు ఏరియాను అమరావతి ఫ్యామిలీ వెల్ఫేర్ కర్యాలయం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా పోలియో చుక్కలు వేయించి పోలియో


ఉత్పత్తివారి పల్లె హైరిస్క్ ఏరియాలో పర్యటించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న


ఉత్పత్తివారి పల్లె హైరిస్క్ ఏరియాలో పర్యటించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న

రహిత దేశం గానూ,రాష్ట్రం గా తీర్చిదిద్దవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హైరిస్క్ ఏరియాలలో గుర్తించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో చుక్కలు వేసిన పిల్లలకు ఎడమ చిటికెన వేలు మార్కింగ్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్స్ పోలియో పరిశీలకులు డాక్టర్ ప్రవీణ్ , తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి రాజేష్ కుమార్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఆర్బిఎస్కే కోఆర్డినేటర్ నవీన్, మల్టీపర్పస్ హెల్త్ యాక్షన్స్ ఆఫీసర్ ఎం ఈ ప్రసాద్ పల్స్ పోలియో రూట్స్ సూపర్వైజర్స్ ఎం లక్ష్మీదేవి వి జనార్దన్ రావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముద్దనూరు, డిసెంబర్ 21**
స్థానిక వైయస్సార్ పార్టీ కార్యాలయంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగపట్నం సమీపంలో ఉన్న యేసు శరణాలయంలో మానసిక వికలాంగులకు భోజన సదుపాయం ఏర్పాటుచేసి వారికి పనులు పాలు పంపిణీ చేశారు. వైయస్


జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



వైఎస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రమణారెడ్డి, రామారెడ్డి, ఎంపిటిసి చలామరెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, మణికంఠ రెడ్డి, అగుదూరు రమేష్, రామాంజనేయరెడ్డి, రాజుల సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి,పరమేశ్వర రెడ్డి,బాబుల్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,గోపాలకృష?,తిరుమలరెడ్డిసూర్యముని రెడ్డి,ప్రణీత్ రెడ్డి,నాగం నాయుడు,శివశంకర్ యాదవ్, సుబ్రమణ్యం,నాగేంద్ర,లక్ష్మినారాయణ రెడ్డి,సునీల్ యాదవ్,కొండారెడ్డి,రాజగోపాల్ రెడ్డి,వాసు,జానీ,వెంకట్ ఆర్ట్స్,ఆదినారాయణ రెడ్డి,మహేశ్వర రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటలపై జంట ఏనుగుల దాడులు

**రామకుప్పం, డిసెంబర్ 21:**
మండలంలోని నానియాల తాండ అటవీ సమీప ప్రాంతమైన పంట పొలాలపై జంట ఏనుగులు దాడులు చేశాయి. గత మూడు రోజులుగా ననియాల, ననియాల తాండ గ్రామ సమీపంలోని పంటలపై చీకటి పడితే ఏదేఛగా సంచరిస్తూ రైతుల పండిస్తున్న పంటలను అపారనష్టం కలిగిస్తున్నాయి. శనివారం రాత్రి బధ్యానాయక్, తావిరమ్మ, కృష?మూర్తి లకు చెందిన వరి, రాగి పంటలను నాశనం చేశాయి. కుప్పం మండలం


వరి పంటను చిందర వందర చేసిన ఏనుగులు


ననియాల తండాలో ఏనుగు సంచారం

కంగుందికి అనుకుని ఉన్న తమిళనాడు అటవీ ప్రాంతం నుంచి మూడు ఏనుగులు ఉన్న ఒంటరి ఏనుగు విడిపోయింది. జంట ఏనుగులు పచ్చారు మాకులపల్లి, రామాపురం తాండ, ననియాల, ఎస్ గొల్లపల్లి , పంద్యాల మడుగు తదితర ప్రాంతాల్లో మదపుటేనుగులు సంచరిస్తూ అలవాటైపోయింది. అటవీ ప్రాంతంలో కందకాలు ,సోలార్ కంచె సక్రమంగా లేకపోవడంతో ఏనుగులు పంటల పైకి వస్తున్నాయని రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు చొరవ చూపి ఏనుగుల దాడులను నివారించాలని కోరారు.


మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని

# యువతకు నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారు

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్

**బద్వేల్, డిసెంబర్ 21:**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంతవరకు ఆ హామీ అమలుకు నోచలేదని, ఎప్పుడు అమలు చేస్తారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ ప్రశ్నించారు. ఆదివారం మైదుకూరులో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు.అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు.చదువు కున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారు అన్నారు.అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి 3000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్ లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్,ఉపాధ్యక్షులు గండి.సునీల్ పాల్గొన్నారు.


బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న మ్మెల్యే కాకర్ల సురేష్

# ఇల్లు కాలిపోయిన బాధితులకు కొండంత అండ

### కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం.. ఇల్లు కట్టించి ఇస్తానని భరోసా.. అండగా నిలిచిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి(వింజమూరు), డిసెంబర్ 21:**
ఇల్లు కాలిపోయి నిరాశ్రయులుగా మిగిలిపోయిన బాధితులకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కొండంత అండనిచ్చారు. వింజమూరు మండలం నల్లగొండ్ల ఎస్టి కాలనీకి చెందిన పోలయ్య ఇల్లు శనివారం నాడు సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం నాడు సాయంత్రం వారి నివాసం వద్దకు వెళ్లి బాధితులతో మాట్లాడి వారిని పరామర్శించారు. జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని టిడిపి పార్టీ నాయకులు నేను అందరం అండగా ఉంటామని భరోసా కల్పించారు.కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా తక్షణ ఆర్థిక సహాయంగా 25 వేల రూపాయలను అందజేశారు. అదేవిధంగా వారికి ప్రభుత్వం ద్వారా రెండు కాలనీలను మంజూరు చేయించి ఇంటిని నిర్మించి ఇస్తామని తెలిపారు. అత్యవసరంగా ఉండేందుకు తాత్కాలిక ఇంటిని ఏర్పాటు చేయాలని నాయకులకు సూచించారు. అదేవిధంగా కాలనీలో పలు సమస్యలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, స్థానిక నాయకులు, అనిపి రెడ్డి తిరుపాలు రెడ్డి, మాజీ సర్పంచ్ పెంచల రెడ్డి, బి సుబ్రహ్మణ్యం, ఓబులరెడ్డి, మురళి, అశోక్, శ్రీనివాసులు రెడ్డి, వెంగళరావు, గూడా నవీన్, సుబ్బరాయుడు, దనిరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

# జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామకుప్పం, డిసెంబర్ 21:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నేతలు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం వైయస్సార్ సర్కిల్ వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ఎత్తున కేక్ కత్తిరించి ఒకరికొకరు పంచుకొని జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు బాబు రెడ్డి , కో కన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, భరత్ పిఎ మురుగేష్, నేతలు చంగారెడ్డి, కేశవరెడ్డి, యశ్వంత్ రెడ్డి, శ్రీనివాసులు, గోవిందప్ప, గణేష్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న వైసీపీ నేతలు

# వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

**నల్లపరెడ్డి రక్తదానం..**

**నెల్లూరు,డిసెంబర్ 21:**
కోవూరు నియోజకవర్గం, ఇందుకూరుపేట మండలం, రాముడుపాలెం గ్రామంలో వైసీపీ రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్ పుట్టినరోజు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా రక్త దానం శిబిరంలో రక్త దానం చేశారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపానేజ ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి ,గొల్లపల్లి విజయకుమార్, కొండూరు అనిల్ బాబు,బట్టేపాటి నరేంద్ర రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ప్రసన్న


జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేస్తున్న ప్రసన్న

# పల్స్ పోలియో కార్యక్రమం

**ఉదయగిరి(వరికుంటపాడు) డిసెంబర్ 21:**
వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ ప్రాథమిక కమ్యూనిటీ వైద్య అధికారి జీర్రా మరియా రోజా ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ యువనేత మారినేని రామక ృష?,సీనియర్ నాయకులు కూండ్ల నరసింహారావు, లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు. అనంతరం యువనేత మారినేని రామక ృష? చేతుల మీదగా పసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.అనంతరం సీనియర్ నాయకులు నరసింహారావు, లక్ష్మీ నరసయ్య ,మల్లంపాటి కొండప నాయుడు చేతుల మీదుగా చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందరరేగా యువనేత రామక ృష? మాట్లాడుతూ ప్రభుత్వం పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేత ృత్వంలో నియోజకవర్గంలో పోలియో చుక్కలు కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్ము మాల్యాద్రి, పులివర్తి భవాని, నూతలపాటి ప్రసన్న, తల్లిదండ్రులు,అంగన్వాడి టీచర్లు గోళ్ళ పద్మావతి, కంచుపాటి మరియమ్మ,వైద్య సిబ్బంది ఆశ వర్కర్ మెడ బలిమి సరస్వతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


పోలియో చుక్కలు వేస్తున్న యువనేత రామకృష్ణ


పాల్గొన్న సీనియర్ నాయకులు లక్ష్మీ నరసయ్య నరసింహారావు, మల్లంపాటి కొండప నాయుడు

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బుచ్చిరెడ్డిపాలెం, డిసెంబర్ 21:**
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుచ్చిరెడ్డి పాలెం మండలంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుచ్చిరెడ్డి పాలెం మండలం, సాల్మాన్ పురం గ్రామంలో ముందుగా స్వర్గీయ డాక్టర్. వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, కేక్ కటింగ్, అన్నదానం కార్యక్రమం జరిగింది.దామరమడుగు గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్వర్గీయ డాక్టర్. వై.యస్ రాజశేఖర్ రెడ్డి. విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం రక్తదాన శిబిరం, కేక్ కటింగ్, అన్నదానం కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి , కోవూరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు,నియోజకవర్గ పరిశీలకులు కొండూరు అనిల్ బాబు ,వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాల శంకర్ రెడ్డి ,కన్వీనర్లు చెర్లో సతీష్ రెడ్డి, షేక్ షాహుల్, కౌన్సిలర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు,మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నేతలు


జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో అన్నదానం చేస్తున్న నేతలు

# పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా పోలియో డ్రైవ్.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి(దుత్తలూరు), డిసెంబర్ 21:**
దుత్తలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో పోలియో నిర్మూలన లక్ష్యంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, పోలియో వ్యాధి పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలియో చుక్కల కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని తెలిపారు. పోలియో చుక్కలు వేయడం వల్ల చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి, శాశ్వత వికలాంగతకు దారితీసే పోలియో వ్యాధి నుంచి పూర్తి రక్షణ లభిస్తుందని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పోలియో నిర్మూలన కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కలిగినదని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పోలియో చుక్కల కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ , వైద్య సిబ్బంది


పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ , వైద్య సిబ్బంది

# పోలియో రహిత సమాజమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

## రెండు చుక్కలు వేయండి.. పోలియో తరిమేయండి.. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జెడ్పీ మాజీ చైర్మన్ చంచల బాబు యాదవ్..

**ఉదయగిరి, డిసెంబర్ 21 :**
ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చంచల్ బాబు యాదవ్ ఆదివారం నాడు నెల్లూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా తమ తల్లిదండ్రులు వేయించాలని కోరారు. ముఖ్యంగా పుట్టిన బిడ్డల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లల వరకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అందుకు అందుబాటులో ఉన్నటువంటి వైద్య కేంద్రం కు పిల్లలను తీసుకొని వెళ్లి చేయించాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ నేత ృత్వంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు రెండు చుక్కలు పోలియో మందు వేయించి పోలియో రహిత సమాజం నిర్మించాలని ఎందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా క ృషి చేయాలని అన్నారు. రెండు పోలియో చుక్కలు పిల్లలకు అందించడం ద్వారా సమాజం నుంచి తరిమేర్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న చంచల బాబు యాదవ్..


పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న చంచల బాబు యాదవ్..

## రెండు పోలియో చుక్కలతో అంగ వైకల్యానికి చెక్ పెడదాం

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ..**

**నెల్లూరు, డిసెంబర్ 21:**
పోలియో సోకితే పిల్లలు జీవితాంతం అంగవైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.పోలియో దినోత్సవం సందరరేగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందరరేగా రెండు పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయన్నారు.ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.మీ మీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పాటు ఇరుగు పొరుగున ఉన్న ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని సూచించారు.మళ్ళీ వేయిద్దాంలే .. గతంలోవేయించాం కదా.నిర్లక్ష్యం చిన్నారుల పాలిట శాపం కాకూడదన్నారు.రెండు పోలియో చుక్కలతో వైకల్యానికి శాశ్వత చెక్ పెట్టాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపిలుపునిచ్చారు.


చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

# ఇంటింటికి సంక్షేమం - అన్ని వర్గాలకు సమన్యాయం

## ప్రతి హామీ అమలు చేసాం.. దళితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ. . ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు, డిసెంబర్ 21:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. దళితుల ఇళ్ల స్థలాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం దామర మడుగు గ్రామంలో అరుంధతి వాడకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. అరుంధతి వాడలోని మాతమ్మ ఆలయంలో పూజలు ఈ సందరరేగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అరుంధతి వాడ సమీపంలో 2014 లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినా స్థలాన్ని అభివ ృద్ధి చేయకుండా గత వైసిపి పాలనలో దళితులు నిరాదరణకు గురయ్యారు.బుచ్చిరెడ్డి పాళెం మండల టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్ దళితులకు జరిగిన అన్యాయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ద ృష్టికి తేవడంతో తక్షణమే స్పందించిన ప్రశాంతమ్మ నివాస యోగ్యంగా లేని దళితుల ఇళ్ల స్థలంలో సొంత నిధులతో మట్టి తోలించి అధికారులతో మాట్లాడి 18 మందికి పట్టాలు ఇప్పించారు. ఏళ్ళ తరబడి న్యాయం జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక బాధలు పడుతున్న అరుంధతీవాడ ప్రజలు ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి క ృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేదలకు పక్కా ఇళ్ళు, ఇళ్ల పట్టాల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని ముఖ్యమంత్రి మరియు గ ృహ నిర్మాణ శాఖా మంత్రి ద ృష్టికి తెచ్చానన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్ది అర్హులైన ప్రతి ఒక్కరికి నివాస స్థలాల మంజూరుకు క ృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల వ్యవధిలో రాష్టంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియ చేశారు. రాష్ట ఆర్థిక పరిస్థితి అనుకూలించక పోయినా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార సేవలో, స్త్రీ శక్తి, దీపం . 2 తదితర సంక్షేమ పథకాలు అమలు చేసి సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన విషయాన్ని వివరించారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల కాలంలో దామరమడుగు గ్రామంలో 24 లక్షల 30 వేలతో నిర్మించిన డ్రైన్లు, 32 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో 4 లక్షల ఎంపి లాడ్స్ తో ముస్లిం స్మశాన వాటిక నిర్మాణం, 8 లక్షల జల్ జీవన్ నిధులతో ఇంటింటికి కుళాయి సౌకర్యం, 25 లక్షల 15 వ ఆర్థిక సంఘ నిధులతో చేసిన అభివ ృద్ధి పనులు ఒక్క దామరమడుగు గ్రామంలోనే 1 కోటి 50 లక్షల 81 వేలు వెచ్చించి చేసిన అభివ ృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియ చేసారు. కేవలం ప్రభుత్వ నిధులే కాకుండా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగునీటి కాలువలలో పూడిక తీత, స్కూల్ కెళ్లే గిరిజన విద్యార్థులకు నిరంతర ఆటో సౌకర్యం, మసీదులకు వాటర్ కూలర్లు, రంజాన్ తోఫా తదితర సేవలను ఈ సందరరేగా గుర్తు చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బుచ్చిరెడ్డి పాళెం మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీక ృషా?రెడ్డి, స్థానిక శివాలయం చైర్మెన్ పూండ్ల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, ఎస్సి సెల్ కార్యదర్శి పీతల వెంకటరమణ,రైతు నాయకులు మధురెడ్డి, యువజన నాయకులు వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


అర్హులకు పట్టాలు అందజేస్తున్న ప్రశాంతి రెడ్డి


ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం


రక్తదానం చేస్తున్న వైకాపా కార్యకర్తలు

# జగన్ పుట్టినరోజు వేడుకల్లో రక్తదానం

**నెల్లూరు, డిసెంబర్ 21:**
కోవూరు నియోజకవర్గం, బుచ్చిరెడ్డిపాళెం మండలం, సాల్మాన్ పురం గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి ఆధ్వర్యంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొనారు అనంతరం కేక్‌ను కట్ చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించి మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
మాజీ మంత్రివైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలోనల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి ,వీరి చలపతిరావు ,కొండూరు అనిల్ బాబు ,బుచ్చి రూరల్ వైసిపి అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి బుచ్చి టౌన్ అధ్యక్షులు షేక్ రాహుల్ మరియు బుచ్చి నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు మరియు రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ స్థాయి పదవుల్లో ఉన్న వైసిపి నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు,కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ప్రసన్నకు బొకే అందిస్తున్న వైకాపా కార్యకర్తలు

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**మండల కన్వీనర్ చంద్రబాబు నాయుడు.. ప్రధాన కార్యదర్శి మాచర్ల..**

**ఉదయగిరి(కొండాపురం), డిసెంబర్ 21:**
జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు కొండాపురం మండల కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ పోలినేని చంద్రబాబు నాయుడు, సర్పంచ్ బద్దిపూడి మాచర్ల. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాలలోపు ఉన్న ప్రతిచిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని పోలియో వ్యాధి నుంచి శాశ్వత రక్షణ కల్పించాలన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన జీవితం రెండు చుక్కలతో ఉంటుందన్నారు. ఒక చుక్క – జీవితాంతం భద్రత పోలియో రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యవంతమైన సమాజం మన లక్ష్యం అని పేర్కొన్నారు. మీ సమీపంలోని పోలియో కేంద్రంలో చుక్కలను వేయించాలని చెప్పారు. పోలియో మహమ్మారిని తరిమికొడదాం చిన్నారుల బంగారు భవిష్యత్తుకి బాటలు వేద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తల్లిదండ్రులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

# మతోన్మాదదాడులను ఖండిద్దాం

**కొవ్వొత్తుల ర్యాలీ జయప్రదం చేయండి .. జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ..**

**తాడిపత్రి డిసెంబర్ 21:**
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణకాండను, మతోన్మాద దాడులను ఖండిస్తూ చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీని జయప్రదం చేయాలని ఆదివారం జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జై శ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ సోమవారం



సాయంత్రం 6 గంటలకు గాంధీ కట్ట నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా యల్లనూరు రోడ్డు సర్కిల్ నుండి గాంధీ సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడుతుందన్నారు. ప్రతి హిందువు తమ వంతు బాధ్యతగా ఈ ర్యాలీలో పాల్గొని, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మతోన్మాద దాడులను ఖండించాలన్నారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## జననేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**తాడిపత్రి డిసెంబర్ 21:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత, జనహృదయ నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్తా...

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..



**తాడిపత్రి, డిసెంబర్ 21:** మాజీ ముఖ్యమంత్రి జగనన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలతో కలిసి ముందడుగు వేస్తూ, ముందుకు సాగుతానని మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని తాడిపత్రి నియోజకవర్గం నలుమూలల నుంచి వందలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీ అచంచలమైన విశ్వాసం, నిబద్ధతే తనకు బలంగా నిలుస్తోందని తెలిపారు.



చిన్నారుల నడుమ కేక్ కట్ చేస్తున్న వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి

## పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ

**తాడిపత్రి, డిసెంబర్ 21:** మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పునస్కరించుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి పేదలకకు చీరలు, దుప్పట్లు పంపిణి చేశారు. ముందుగా తాడిపత్రి పట్టణంలోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిన్న పిల్లల ఆశ్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి కేక్ కటింగ్ చేసి,అన్నదానం చేపట్టారు. అనంతరం వృద్దులకు పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణి చేశారు.



చిన్నారులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

## క్యాన్సర్ బాధితురాలికి నిత్యావసరాలు అందజేత

**అనంతపురం రూరల్, డిసెంబర్ 21:** క్యాన్సర్ బాధితురాలికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్‌పర్సన్ శ్రీమతి. డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించారు. శ్రీ సత్యసాయి జిల్లా, ఎన్‌పి కుంట మండలం, గవకన్నపల్లి ప్రాంతానికి సావిత్రమ్మ గత ఏడాదిగా క్యాన్సర్‌తో ఇబ్బంది పడుతూ కీమోథెరపీ చేయించుకుంటున్నారు. వారి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సహాయాన్ని కోరారు. ట్రస్ట్ సభ్యులు పెద్దవడుగూరు గ్రామ వాస్తవ్యులు శ్రీమతి అరుణ పుట్టినరోజు సందర్భంగా భర్త మలగవేలి లక్ష్మిరెడ్డి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం అనంతపురంలోని ఆదర్శనగర్ పుట్టినిల్లు ఆశ్రమంలో సావిత్రమ్మకు రెండు నెలలకు సరిపడా 35 రకాల నిత్యావసర వస్తువులు, ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. ఈ సందరరేగా నిర్మలమురళి మాట్లాడుతూ అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎంతోమంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. మా సంకల్పం మీ అభివ ృద్ధి నినాదంతో ట్రస్ట్ సభ్యుల సహకారంతో చేస్తున్న సేవా కార్యక్రమాలకు దాతల సహకారం మరువలేనిదన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మరింత మందికి సహాయం చేయడానికి నిత్యం క ృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సావిత్రమ్మ కుమారుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో వైభవంగా హిందూ సమ్మేళనం

### యువకుల బైక్ ర్యాలీ ..

**ఆత్మకూరు, డిసెంబర్ 21:** ఆత్మకూరు ఉప మండల కేంద్రంగా స్థానిక శ్రీ కనకదాస కళ్యాణ మండపంలో ఆదివారం హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు యువకులందరూ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథి పూజ్య స్వామీజీ శ్రీ విద్యా నృసింహ భారతికి ఎదురెళ్లి హిందూ బంధువులందరూ స్వాగతం పలికారు. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి అర్చన చేసి అక్కడి నుంచి పూర్ణకుంభంతో స్వామీజీ వారికి స్వాగతం పలుకుతూ వేదికదగ్గరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్వామీజీ హిందూ బంధువులను ఉద్దేశించి సందేశమిస్తూ స్వాతంత్ర ఉద్యమ కాలం నుండి హిందూ బంధువుల ఐకమత్యం కోసం క ృషి చేస్తున్న ఏకైక సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం అని, మన దేశీయ వస్తువులను ఉపయోగించాలని దేశీయ గోవుల పెంపకం ప్రోత్సహించాలన్నారు. భగవద్గీత మనమందరం పటిస్తూ ఆచరించే అత్యుత్తమైన గ్రంథమని మన పిల్లలకు మన ధర్మాన్ని గురించి చెప్పాల్సిన బాధ్యత నేటితరం తల్లిదండ్రులకు , పెద్దలకు, విద్యావంతులు, ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని తెలియజేశారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వనాథ్ రెడ్డి (విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి) ప్రసంగిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడాలంటే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం చెబుతున్న పంచ పరివర్తనను అనుసరించాలని హిందూ బంధువులందరూ ఆదివారాన్ని పవిత్ర దినంగా భావించి హిందూ ధర్మం పరిరక్షణ కోసం ఆదివారాన్ని సెలవుగా స్వీకరించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బెల్స్ పాఠశాల, హోలీ స్పిరిట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి సభ్యులు పాల్గొన్నారు



ఆత్మకూరులో జరిగిన హిందూ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న శ్రీ విద్యానర్సింహ భారతి స్వామి





హిందూ సమ్మేళనం సందర్భంగా ఆత్మకూరులో బైక్ ర్యాలీ నిర్వహించిన దృశ్యం. హిందూ సమ్మేళనానికి హాజరైన జనం

# రజకులకు కూటమి ప్రభుత్వం భరోసా

### విజయవంతమైన రజక ఆకాంక్ష సభ-4..
### రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి..
### డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు..

**తాడిపత్రి, డిసెంబర్ 21:** రజకులకు కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని రజక వెలేఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు పేర్కొన్నారు. కోనసీమ జిల్లా అమలాపురం తాలూకా ముమ్మడివరం నందు ఆదివారం రజక వెలేఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రజక ఆకాంక్ష సభ-4 విజయవంతంగా కొనసాగింది ఈ రజక ఆకాంక్ష సభ.4 కు కోనసీమ జిల్లాలోని రాజకీయ ప్రతినిధులు హాజరై, రజకుల యొక్క స్థితిగతులను తెలుసుకొని, రజకుల ఆకాంక్షలు రజకులకు సంబంధించిన జీవోలను ప్రతిష్టాత్మకంగా అమలు అయ్యే దిశగా కూటమి ప్రభుత్వం ద ృష్టికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రజకులకు ఎప్పుడూ కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందరరేగా రచయిత రజక వెలేఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నందు రజక కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్స్ గా బాధ్యతలు స్వీకరించిన వారు ఆంధ్రప్రదేశ్ లోని రజక సోదరులకు ఎక్కడ ఏ కష్టం వచ్చిన వారి వద్దకు వెళ్లిన డైరెక్టర్స్ సమస్యలను పరిష్కరిస్తున్నందుకు వారికి క ృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం రజకులకు వెన్నంటే నిలుస్తుందని తెలిపారు. రజక ఆకాంక్ష సభలకు సహకరిస్తున్న రజక సంఘాల పెద్దలకు, రజక వ ృత్తిదారులకు, మహిళలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, డైరెక్టర్స్ మెంటరావు సతీష్ చంద్ర, మధు, ధర్మారావు, గణేష్, పల్లపురావు రాము, రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### చిన్నారులకు పోలియో టీకాలు..
### ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి..

**తాడిపత్రి, డిసెంబర్ 21:** నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో టీకా వేయుద్దామని, ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కల వేయిద్దాం, పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దామని శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు చిన్నారులకు పోలియో టీకా వేశారు. ఎన్ని పనులున్నా, వదిలి పెట్టి ఖచ్చితంగా చిన్నారులకు టీకా వేయించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా పోలియో రహిత సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి అభినందించారు.



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

# కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే

### డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు ..

**పామిడి, డిసెంబర్ 21:** కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే అని ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మెన్ డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి అసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారు ఆదివారం ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ కంటిచూపు బాగుండటం ద్వారానే ఎవరి పనులు వారే చేసుకోగలరని తెలిపారు. బెంగుళూరు శంకర కంటి అసుపత్రి వైద్యనిపుణులు డాక్టర్ అంజలి మాట్లాడుతూ మానవ జీవిత గమ్యానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళ పట్ల నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. కంటి వైద్యనిపుణులు డాక్టర్ అంజలి కంటిచూపు మందగించిన 120 మందిని పరీక్షించి అందులో 40 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలు చేయించుకోవటానికి వచ్చిన వారితో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది. అద్యక్షులు రఘువీర్ రావు ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి హాజరైన వారందరకీ అన్నదానం చేశారు.



కంటిచూపు మందగించిన మహిళను పరీక్షిస్తున్న డాక్టర్ అంజల మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత ..**

పర్యావరణ పరిరక్షణ మనందరి బాద్యత అని వివరిస్తూ ఉచిత కంటి మెగా వైద్యశిభిరంలో డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మొక్కలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మానవహక్కుల సంఘము సౌత్ ఇండియా కార్యదర్శి ఆవుల ప్రసాద్, అద్యక్షులు రఘువీర్ రావు, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, అరుణబాయ్, షేక్షావలి, గంగశేఖర్, ప్రసాద్, అల్లెపురం నాగరాజు, కొండూరు అమర్నాథ్ రెడ్డి, నరేష్, రాకేష్, జయరాం పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.



తాళ్లూరి హరికృష్ణను సన్మానిస్తున్న పరిటాల శ్రీరామ్

## ఐఈఎస్‌లో ఆల్ ఇండియా 22వ ర్యాంక్ సాధించిన తాల్లూరి హరికృష్ణ

### సన్మానించిన ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్..

**ఆత్మకూరు, డిసెంబర్ 21:** ఆత్మకూరు మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన తాల్లూరు హరికృష్ణ ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ లో జాతీయస్థాయి 22వ ర్యాంక్ సాధించారు. ఆత్మకూరు మాజీ జడ్పీటీసీ హనుమంతప్ప చౌదరి మనవడైన హరికృష్ణ అత్యుత్తమ ర్యాంక్ సాధించడంపై ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. హరిక ృష? 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు అనంతపురంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విజయవాడ శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో చదివారు. ఐఐటీ పరీక్షలో ఆల్ ఇండియాలో 1365వ ర్యాంకు సాధించారు. ఐఐటీ ఢిల్లీలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం కాలేజీ ప్లేస్మెంట్‌లో మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగం సాధించారు. 2022 వరకు పుణె సిటీలో సివిల్ ఇంజనీర్‌గా పని చేశారు. 2022 నుండి ఆర్డబ్ల్యూఎస్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా కుప్పంలో విధులు నిర్వహిస్తూ, ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ కోసం కష్టపడడారు. తాజాగా ఐఈఎస్ లో 22వ ర్యాంక్ సాధించారు. ఆల్ ఇండియా లెవెల్ ర్యాంక్ సాధించి సిద్దరాంపురం గ్రామం పేరును జాతీయ స్థాయిలో వినిపించేలా చేశారని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. హరిక ృష? తండ్రి వెంకటేశ్ ప్రసాద్ రిటైర్డ్ టీచర్ ఇతర కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులతో పాటు అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. ఉత్తమ ర్యాంక్ సాధించిన హరిక ృష?ను పరిటాల శ్రీరామ్ సన్మానించారు. రాప్తాడు నియోజకవర్గ పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్లినందుకు అభినందించారు. భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని శ్రీరామ్ సూచించారు.

## సయ్యద్ అబ్దుల్ ఖాద్రి వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖురాన్ పఠన పోటీలు

**తాడిపత్రి, డిసెంబర్ 21:** స్థానిక బండా మసీదు సమీపంలోని నూరుల్ ఇస్లాం మదరసాలో తాడిపత్రి సయ్యద్ అబ్దుల్ ఖాద్రి వెలేఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం 4వ ఖురాన్ పఠన పోటీలు నిర్వహించామని ప్రభుత్వ ఖాజి సయ్యద్ హయాత్ బాషా ఖాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజి సయ్యద్ హయాత్ బాషా ఖాద్రి మాట్లాడుతూ చిన్న పిల్లలు ఖురాన్ కంఠస్థానం చేసి, ఖురాన్ సూరాలు చదివే పోటీలో మొదటి ,రెండవ స్థానంలో గెలుపొందిన పిల్లలకు షీల్డ్ గిఫ్ట్ లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బదర్ ఖాద్రి, సయ్యద్ అహ్మద్ రజా ఖాద్రి, హాఫీజ్ సాహెబ్, దాదా, అబుల్ హసన్ తదితరులు పాల్గొన్నారు.




గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం




ఖురాన్ కంఠస్థ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

## 26 నుండి సౌమ నస్క యాగం

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 21:** సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను యువతరంకు వారికి అందించాలని శ్రీ జ్ఞానపీఠం, శ్రీ చంద్ర శేఖర సరస్వతి వారు మూడు రోజులపాటు సౌమ నస్క యాగం నిర్వహిస్తున్నట్లు పీఠం వ్యవస్థాపకులు మధుసూదన్ శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానపీఠం వార్షిక యాగంలో భాగంగా 26, 27, 28 తేదీల్లో మూడు రోజులపాటు రెండవ రోడ్డులోని కాంపౌండ్ ప్రాంగణంలో యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6:45 నుంచి 8:30 వరకు తిరిగి 8:40 నుంచి 12:30 వరకు, మధ్యాహ్నం 3:30 నుండి రాత్రి 8:30 వరకు విశేష పూజలు హోమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగఫలం పొందాలని కోరారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు, డిసెంబర్ 21:** ఆదివారం మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ, ఆకుపూజ ,అర్చనలు చేసి మహానైవేద్యం సమర్పించారు. మహా మంగళహారతి అనంతరం పల్లకి సేవ కుజదోష, కాలసర్పదోష, సర్పదోష నివారణకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమం నిర్వహించారు. భక్తులు స్వామివారి అభిషేకం హోమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శృంగేరి వీరుపాక్ష మఠం పరంపర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్య నృసింహ భారతి మహాస్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారి, ఆలయ ఛైర్మెన్, , పాలక మండలి సభ్యులు స్వామి వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి సత్కరించారు.



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న శృంగేరి వీరుపాక్ష మఠం పరంపర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్య నృసింహ భారతి మహాస్వామి



విద్యార్థినులకు విద్యాసామగ్రి అందజేస్తున్న మీసేవ చంద్ర

## ముదిగుబ్బలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**ర్యాలీ, కేక్ కట్%౫% బాలికలకు విద్యాసామగ్రి పంపిణీ**

**ముదిగుబ్బ, డిసెంబర్ 21:**
వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ముదిగుబ్బ మండల కేంద్రంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం వైఎస్సార్సీపీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి అక్కడే జగన్ జన్మదిన కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జగనన్న పాలనలో అమలైన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిన పాలనను కొనియాడారు.
జన్మదిన వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. స్థానిక బీసీ బాలికల వసతిగృహాన్ని సందర్శించిన వైఎస్సార్సీపీ నాయకులు అక్కడ చదువుకుంటున్న 87 మంది విద్యార్థినీలకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. పుస్తకాలు, పెన్నులు, అట్టలు అందజేస్తూ విద్యార్థినీలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ నాయకులు నారాయణరెడ్డి, మండల వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు వేలూరి చంద్రమోహన్ నాయుడు(మీసేవ), నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయమ్మ, ముదిగుబ్బ సర్పంచు లక్ష్మీదేవి, చెనరాయుడు, ఉప సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, రవి నాయక్, గోపికృష్ణ, పరిటాల భాష, మస్తాన్ మల్లా, గుండ్ల శ్రీను, సరితాల భాష తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పూలతో అలంకరణ.
శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి పూలతో అలంకరణ

## వైభవంగా ధనుర్మాస పూజలు

**అమరాపురం, డిసెంబర్ 21:**
అమరాపురం శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయమునందు ఆదివారం ధనుర్మాస పూజలు శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అర్చకులు శ్రీనిధి బట్టర్ అభిషేకం, పుష్ప అలంకరణ, మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి అర్చకులు హరీష్ బట్టర్ అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు, పూలతో అలంకరణ వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ధనుర్మాసం సందర్భంగా ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి ప్రత్యేకంగా ఆర్యవైశ్య మహిళలు భక్తి గీతాలు, పాటలు వినిపించారు.



భక్తులకు ప్రసాదం అందజేస్తున్న దృశ్యం
ధనుర్మాసం పూజల్లో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు

## పోలియో చుక్కలు జీవితానికి వెలుగు

**డాక్టర్ భార్గవ్, డాక్టర్ అంబరీష్,.**

**అమరాపురం, డిసెంబర్ 21:**
0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా జీవితానికి వెలుగు నింపవచ్చని డాక్టర్ భార్గవ్, డాక్టర్ అంబరీష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలో అమరాపురం హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 57 బూతుల వద్ద పోలియో చుక్కలను చిన్నారులకు %శ్రీ% మొత్తం.5, 767 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయవలసి ఉండగా 5,400 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ భార్గవ్ డాక్టర్ అంబరీష్ తెలిపారు. మండలం మొత్తం 92%లు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఇంకనూ మిగిలిన వారికి సోమవారం, మంగళవారం రెండు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. దేవగానపల్లిలో డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు పోలియో చుక్కల బూతుల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు ఏ.ఎన్.ఎం. లు పాల్గొన్నారు.




దేవగానపల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు



అమరాపురంలో పోలియో చుక్కలు వేస్తున్న బూతుల వద్ద పరిశీలిస్తున్న డాక్టర్ అంబరీష్

**హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా**

# ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎన్నిక పట్ల హర్షం

**బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్న నాయకులు ..**

**రోళ్ల, డిసెంబర్, 21 :**
హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజుని నియమించడం పట్ల మండల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ర్యాలీగా వెళ్లి బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెస్ రాజు సమర్థవంతమైన నాయకత్వంలో హిందూపురం పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు శాసనసభ నియోజకవర్గాల్లోనూ తెలుగుదేశం పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్న సంపూర్ణ విశ్వాసం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉందని తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో ఇప్పటివరకు మారుమూల ప్రాంతమైన మడకశిర నియోజకవర్గానికి జిల్లా అధ్యక్ష పదవి కేటాయించిన దాఖలాలు లేవు ప్రస్తుతం పార్టీ అధిష్టానం మడకశిర నియోజకవర్గ ముద్దుబిడ్డ ఎమ్మెస్ రాజుని జిల్లా అధ్యక్షునిగా నియమించడం ద్వారా మడకశిర నియోజకవర్గ ప్రజలను గౌరవించినట్లు అయిందన్నారు. ఈ నియోజకవర్గ ప్రజల తరఫున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి, ఎమ్మెస్ రాజు వెంట ఎల్లప్పుడూ ఉండి ముందుకు నడిపిస్తున్న మడకశిర నియోజకవర్గ ప్రియతమ నాయకులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మడకశిర



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జీ.కే ఈరన్న,తెదేపా ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు, క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం మంజునాథ్,మండల తెలుగు యువత అధ్యక్షులు హేమంత్, మాజీ ఎంపీపీ కిష్టప్ప, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసప్ప పాళ్యం నాగరాజు,వైస్ సర్పంచి ఎల్కేపల్లి రాజు, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, దొడ్డఈరప్ప,యువ నాయకులు ఆనంద్, టి ఎన్ టి యూ సి నియోజకవర్గ కార్యదర్శి ఉమేష్,ఆసుపత్రి కమిటీ సభ్యులు కాంతరాజు, ముదుపే గౌడ్,నాయకులు ఎల్ ఐ సి నాగభూషణ, రామక్రిష?, వద్రహట్టి నాగరాజు,సురేష్, బిలియప్ప, నారాయణప్ప,తదితర నాయకులు పాల్గొన్నారు..



ర్యాలీగా వెళ్తున్న నాయకులు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

# మడకశిరలో అంబరాన్నంటిన సంబరాలు

**హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నియామకం.. మడకశిరలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టిన తెలుగు తమ్ముళ్లు..**

**రోళ్ల, డిసెంబర్ 21 :**
ఎల్లప్పుడూ నమ్ముకున్న వారికి, ఇచ్చిన పదవికి న్యాయం చేసే చిత్తశుద్ధి గల ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులుగా నియమించడంతో మడకశిర లో తెలుగు తమ్ముళు ఆదివారం సంబరాల్లో మునిగితేలారు. పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ కూడలిలో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కష్టాన్ని నమ్ముకుని, నమ్ముకున్న వారికి అండగా ఉంటూ ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ అంచెలంచలుగా ఎదిగిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అంటూ నినాదాలు చేశారు. ఏ పదవి ఇచ్చినా పదవికి న్యాయం చేయడంతో పాటు ప్రజలకు సేవ చేసే గొప్ప గొప్ప గుణమున్న నాయకుడని పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టారని కొనియాడారు. టీటీడీ పాలకమండలి సభ్యులుగా, ఎమ్మెల్యేగా, ప్రస్తుతం పార్టీ జిల్లా అధ్యక్షులుగా మడకశిరను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సమర్థవంతమైన గొప్ప



ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

నాయకుడిగా పేరు సంపాదించుకున్నారని మడకశిర ప్రజలు వారి సంతోషాన్ని సంబరాల రూపంలో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కళిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు,పట్టణ కన్వీనర్ నాగరాజు, సింగల్ విడో అధ్యక్షులు కన్నా, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



మడకశిరలో సంబరాలు చేసుకొంటున్న నాయకులు. బాణాసంచా కాలుస్తున్న నాయకులు

# గ్రామ గ్రామాన మిన్నంటిన జగనన్న జన్మదిన వేడుకలు

**బత్తలపల్లి, డిసెంబర్ 21 :**
జననేత, మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బత్తలపల్లి పాతూరు బీసీ కాలనీ, వెంకటగారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బర్త్ కేర్ ను ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను వైఎస్ జగన్మోహన్రెడ్డి వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా ప్రజలకు అందించారన్నారు. నేడు సంక్షేమ పథకాలను అందించకుండానే, ఇచ్చిన హామీలను



పాతూరు బీసీ కాలనీలో జగనన్న వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్



వెంకట గారి పల్లి గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు

నెరవేర్చకుండానే ప్రజలకు ఎలా కోతలు విధించాలని కూటమి సర్కార్ ఎదురుచూస్తోందన్నారు. పింఛన్లు, రేషన్కార్డులు ఏరివేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు, పింఛన్లను నేరుగా ప్రజలకు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. అనంతరం వైఎస్సార్సీపీ యువకుల ఆధ్వర్యంలో పెద్ద-ఎత్తున బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. పాతూరు బీసీ కాలనీకి చెందిన మందల నరసింహులు,ఎంపీటీసీ నరసింహుడు, మందల నారాయణ, మందల మనోహర్, ఎం నరేంద్ర, జగన్, పెద్దన్న, కపాడం శివ, మండల హరి, చెడుపోతుల ధన, బిల్లే లక్ష్మణ, బిల్లే వెంకట్ నారాయణ, బిల్లే సూరి, చిట్రా విశ్వనాథ్, మండల వెంకటేష్, గంటాపురం అప్ప స్వామి, బిల్లే రవి, వెంకటగారిపల్లి గ్రామం వైఎస్ఆర్సిపి శ్రేణులు చంటి, గణేష్, రాజా, రవి, తిరుపతయ్య, జి రామాంజి, గంగాధర, కే శివ, డి రాజా, సాయి, జి రాజా, జి రామంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

***30 వరకు గడువు***
***సిడిపిఓ నాగమల్లేశ్వరి ..***

**అగళి,డిసెంబర్ 21:**
మడకశిర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడి కార్యకర్త, సహాయకురాలు పోస్టుల భర్తీకి అర్హులైన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఓ నాగమల్లేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా అగళి మండలంలోని ఖాళీ పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్వైజర్ కే.లీలావతి కోరారు.మండలంలోని ఇనగలూరు గ్రామంలోని సెంటర్ కు అంగన్వాడీ సహాయకురాలు పోస్టుకు బి సి డి కేటగిరీకి చెందిన అర్హులైన వారు, వడగుంటనహల్లి సెంటర్కుసహాయకురాలు పోస్టుకు ఓసి కేటగిరి చెందిన అర్హులైన వారు, రామనపల్లి సెంటర్కు సహాయకురాలు పోస్ట్ కు ఓసి క్యాటగిరి చెందిన అర్హులైన వారు, హెచ్ డి హళ్ళి (ఉల్లేకెర) సెంటర్కు సహాయకురాలు పోస్ట్ కు బి సి డి కేటగిరీకి చెందిన అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే మహిళలు స్థానికులై ఉండి,పదవ తరగతిలో ఉత్తీర?త అయిన 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ఈ పోస్టులకు ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తాం అని అన్నారు.పూర్తి వివరాలకు మడకశిర ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**వివిఎం పాండురంగప్ప..**


**రోళ్ల, డిసెంబర్ 21 :**
మడకశిర నియోజకవర్గం రోళ్ల మండలం హులికుంట పంచాయితీ వన్నారనపల్లి గ్రామంలో అంగన్వాడీలో ఆదివారం రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికర సమితి కన్వీనియర్ వివిఎం పాండురంగప్ప పోలియో చుక్కలు వేసారు. డాక్టర్ ఆశా వర్కర్ అంగన్వాడీ టీచర్ లతో కలిసి ఆయన పిల్లలకు పోలియో చుక్కలు వేసారు.



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నా రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వివిఎం పాండురంగప్ప

## ఏపీటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా యంజారప్ప

**రోళ్ల, డిసెంబర్ 21 :**
ఏపీటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా రోళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు యంజారప్పను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆదివారం నాడు కొత్తచెరువులో జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. యంజారప్ప మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పై నిరంతరం పోరాడుతానని, తనను జిల్లా కార్యదర్శి గా ఎన్నుకొన్నందుకు జిల్లా, రాష్ట్ర ఏపీటిఎఫ్ నాయకులకు యంజారప్ప కృతజ్ఞతలు తెలిపారు. యంజారప్ప ను జిల్లా కార్యదర్శి గా ఎన్నుకొన్నందుకు, మండల ఏపీటిఎఫ్ నాయకులు సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాసులు, శ్రీనివాస రెడ్డి, చంద్రబాబు, యంజారప్పను అభినందించారు.





డి.లత అనూష

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన అగళి కెజిబివి విద్యార్థినులు

**అభినందనలు తెలిపిన ఎస్ఓ నాగరత్నమ్మ..**

**అగళి, డిసెంబర్ 21 :**
మండలస్థాయిలో ఇటీవల నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో వినియోగదారుల హక్కులు సమస్యల పరిష్కారం డిజిటలేషన్ అనే అంశంపై కేజీబీవీలో ఇంటర్మీడియట్ చదువుతున్న లతా అనూషలు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనారు.బుక్కపట్నం లో శనివారం జిల్లా స్థాయి పోటీల్లో కూడా వినియోగదారుల హక్కులు సమస్యల పరిష్కారం అనే అంశంపై ప్రసంగంలో కె.అనుష, ఎస్సే రైటింగ్ లో డి లత, మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనారని అగళి కేజీబీవీ ఎస్ఓ నాగరత్నమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరిరువురు ఒక్కొక్కరు 5000 రూపాయలు నగదు ప్రోత్సాహం తీసుకోవడంతోపాటు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ర స్థాయికి ఎంపిక కావడానికి విద్యార్థులని ప్రోత్సహించి గైడ్ చేసిన ఉపాధ్యాయురాలు సాయికుమారి కి ఎస్ ఓ నాగరత్నమ్మ అభినందనలు తెలియజేసారు.అదే విధంగా మండల జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు అభినందనలు తెలియజేసి రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు


**కణేకల్, డిసెంబర్ 21:**
నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు జీవితాన్ని మలుపు తిప్పుతాయని మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజ్ అన్నారు,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎస్కె మల్లికార్జున, రూరల్ బ్యాంక్ చైర్మన్ వాల్మీకి నాగర్జున, హనుమాపురం గ్రామ ప్రెసిడెంట్ జయ రామ చౌదరి ఆదివారం మండలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మించవచ్చని, పోలియోను శాశ్వతంగా నిర్మూలించవచ్చు అన్నారు. చిన్నారుల నిండు జీవితానికి ఈ రెండు చుక్కలు అత్యవసరమని పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాల్లో భాగంగా 5 ఏళ్ల లోపు ప్రతి బిడ్డకు వ్యాక్సిన్ వేయించి, దేశాన్ని పోలియో రహితంగా దేశంగా మార్చడంలో అందరి కృషి, భాగస్వాములు అవసరమని కోరారు.అలాగే చిన్నపిల్లలకు పల్స్ పోలియో వేస్తూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు తప్పకుండా పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. రెండు చుక్కల పోలియో చిన్నారుల జీవితాన్ని మారుస్తుందన్నారు. ఇవాళ వేయించుకో ని పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు సోమవారం ఇంటి దగ్గరికి వచ్చి సిబ్బంది పోలియో చుక్కలు వేస్తార న్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియుహెల్త్ ఆఫీసర్స్,అంగన్వాడి వర్కర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



పోలియో చుక్కలు వేస్తున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్కె మల్లికార్జున, రూరల్ బ్యాంక్ చైర్మన్ వాల్మీకి నాగార్జున

# అభిమాని వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, డిసెంబర్ 21:**
గుంతకల్ పట్టణంలో జేసీ సోదరుల అభిమాని ఫారుక్ వివాహ వేడుకకు ఆదివారం శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి హాజరైనారు. ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి వేదికపై కూర్చొని ఫారుక్ నిఖా గావించి, అనంతరం నవ వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారులు

# విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**యాడికి, డిసెంబర్ 21 :**
మండలంలోని యాడికి. రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆదివారం వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పల్స్ పోలియో 50 కేంద్రంలో రెండు ట్రాన్సిట్ పాయింట్లు ఒక మొబైల్ టీం తో కలిపి 4801 మంది చిన్నారులకు వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి. రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజన్. డాక్టర్ అప్పయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రూట్ సూపర్వైజర్ లు జుబేదా శోభకుమారి రాంప్రసాద్ గౌడ్ షబ్బీర్ అహమ్మద్ రామచంద్రనాయక్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారులు



బెళుగుప్పలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న పాల్గొన్న ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి. మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

# బెళుగుప్పలో ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి..

**బెళుగుప్ప డిసెంబర్ 21:**
బెళుగుప్ప లో ఆదివారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెళుగుప్ప జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాధ్య ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. మొదట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి వీరన్న,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి విశ్వేశ్వర రెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.
ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత 20 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, అనేక ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టుతుందని రైతులకు మద్దతు ధర గాని ఎరువులు గాని ఇన్పుట్ సబ్సిడీ గానీ ఇన్సూరెన్స్ గాని ఇవ్వడం లేదని కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని మహిళలకు నిరుద్యోగులకు అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం ఈ 20 నెలల కాలంలో ఎన్నికల సమయంలో చెప్పిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదు అని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందన్నారు. దీంతో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొని ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో నాడు నేడుతో పాఠశాలల రూపురేఖలు మారాయని, ఇళ్ళు లేని నిరుపేదలందరికీ ఇళ్ళు ఇవ్వడం జరిగిందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల అందించి అభివృద్ధిని సాధించారని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని పక్కన పెట్టి కేవలం రాజధాని నిర్మాణం అమరావతి పైనే దృష్టి సారిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పాలన 20 నెలల లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్ని ఉందని ఎద్దేవా చేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలసి వైయస్ జగన్ జన్మదినం సందర్భంగా భారీ కేకును కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. జై జగన్ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో



కాలువ పల్లిలో సర్పంచ్ పెద్దన్న ఆధ్వర్యంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, మండల కన్వీనర్ మచ్చన్న, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి కురుబ శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, ఎంపీటీసీ వరలక్ష్మి, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,ఎంపీటీసీలు సురేష్, సర్పంచులు రమినేపల్లి రమేష్, నక్కలపల్లి రామిరెడ్డి, గుండ్లపల్లి పురుషోత్తం, అంకంపల్లి రుద్రానంద, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు వెంకటేశులు, కరుణాకర్, పాతన్న, పురుషోత్తంరాజు, పూల ప్రసాద్, బాబు రెడ్డి, తిమ్మారెడ్డి,నరసింహారెడ్డి, భీమన్న, సుంకానాయక్, తిప్పే స్వామినాయక్, శీనానాయక్ ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పల్లె పల్లెల్లో జగన్ జన్మదిన వేడుకలు..

బెళుగుప్ప మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రమినేపల్లి, గుండ్లపల్లి,యలగలవంక,నక్కలపల్లి ఆవులెన్న, తగ్గుపర్తి, దుద్దేకుంట, కాలువపల్లి, రామసాగరం, గంగవరం తదితర గ్రామాల్లో నాయకులు భారీ కేక్ లను కట్ చేసి, వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు పంచిపెట్టారు.



రమినేపల్లి లో సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం. గుండ్లపల్లి లో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సర్పంచ్ పురుషోత్తం, వెంకట్ రెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**తాడిపత్రి, డిసెంబర్ 21:**
పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి కార్యాలయంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను తాడిపత్రి నియోజకవర్గ వైసీపీ మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈసందరరేగా విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టుకతోనే మహార్జాతకులు అన్నారు. మహార్జాతకులకు కష్టాలు ఉంటాయి కానీ, అసాధ్యమంటూ ఏమీ ఉండదన్నారు. జగనన్నకు అధికారం ఉన్న, అధికారం లేకపోయినా ప్రజల్లో ఆయనకు చరిష్మా ఏ మాత్రం తగ్గదన్నారు.



విఆర్ రామిరెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

మీ కుటుంబాలకు వైకాపా ప్రభుత్వం వల్ల మీకు మంచి సేవలు అంది ఉంటే, మీకు న్యాయం జరిగి ఉంటే, నాకు ఓటు వేయండి అని చాటి చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కరేనని అన్నారు. అనంతరం 130 మంది ఆటో డ్రైవర్లకు యూనిఫాంలు పంపిణీ చేశారు. తాడిపత్రి పట్టణంలో ఆటో డ్రైవర్ లకు లైసెన్స్ లేని వారు అంటూ ఉండకూడదనే ఏకైక లక్ష్యంతో అందరికీ ఉచితంగా డ్రైవర్ లైసెన్సులు, యూనిఫాంలు ఇస్తామని మాట ఇచ్చానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రైవర్ లైసెన్సులు కలిగిన ఆటో డ్రైవర్లు సుమారు 15 లక్షల మంది ఉన్నారని వారికి జీవనం గడపడమే కష్టంగా మారింది. కాబట్టి ఆటో డ్రైవర్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాకు ఆటో రెసిడెన్షియల్ స్కూల్స్, ఆటో రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్ కార్మికుల పేదరికాన్ని నిర్మూలించాలని కోరారు.



ఆటో డ్రైవర్లకు యూనిఫారం పంపిణీ చేస్తున్న దృశ్యం

# కనేకల్ లో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**కనేకల్, డిసెంబర్ 21:**
వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 53 పుట్టినరోజు వేడుకలను కణేకల్ లో ఆదివారం వైయస్సార్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కనేకల్ బస్టాండ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు ఈ కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారు గుర్తుకు చేసుకున్నారు. అనంతరం మెట్టు గోవింద్ రెడ్డి మాట్లాడుతూ..'ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత మొదలైందని చంద్రబాబు మాయ మాటలు నమ్మినందుకు ప్రజలే బాధపడుతున్నారని వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నందుకు జనం ఆవేదన పడుతున్నారని మళ్ళీ వచ్చేది జగన్ ప్రభుత్వమే అన్నారు.మంచి రోజులు త్వరలోనే వస్తాయి' అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి జెడ్పిటిసి నాగిరెడ్డి, మక్బూల్ సాహెబ్, టి ఎస్ ఎస్ రాఫ్, రామిరెడ్డి, హనుమంత రెడ్డి, ఆర్కే బద్రి, వేమన, కో ఆప్షన్ నెంబర్ చిన్న సర్మస్, శ్రీకాంత్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కనేకల్ మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు

# ఏ బి సి డి అవార్డు అందుకున్న ఎస్సై నాగమధుకు అభినందనలు

**కనేకల్ , డిసెంబర్ 21:**
రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా మంగళగిరిలో సైబర్ క్రైమ్ కేసు చేదింపులో రాష్ట్రస్థాయిలో వార్డు సాధించిన కనేకల్ ఎస్పై నాగ మధు ను మండల టిడిపి నాయకులు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి ఏబిసిడి అవార్డుకు ఎంపికైన కనేకల్ ఎస్పై నాగ మధు అత్యుత్తమ ప్రతిభతో చాకచక్యంగా వ్యవహరించి క్రిమినల్స్ ను పట్టుకొని కేసు చేదించడం లో తనువంతుక కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ఎన్నో క్రైమ్ కేసులను చాకచక్యంగా చేదించి రాబోవు రోజుల్లో మరిన్ని అద్భుతమైన అవార్డులు గెలుచుకోవాలని ఆశిస్తున్నామన్నారు. అదేవిధంగా మండలం లో శాంతి భద్రతలకు ఎలాంటి వివాదం కలగనీయకుండా ఎప్పటికప్పుడు తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతమైన వాతావరణాన్ని కలిగించడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ వన్నారెడ్డి, మాజీ మండల కన్వీనర్ లాలెప్ప, సుదర్శన్, మాజీ గోపులాపురం మాజీ సర్పంచ్ బసవరాజు, ఆదికేశవ నాయుడు, వెంకటేష్ నాయుడు, మాజీ ఎంపీపీ మాబు సాహెబ్, చెరువు నీటి సంఘం అధ్యక్షుడు రమేష్, గరుడ చూడు వెంకటేశ్వర్లు, కురబ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎస్పై నాగమధుని సన్మానిస్తున్న మండల టిడిపి కన్వీనర్ లాలెప్ప



ఎస్పై నాగమధును సన్మానిస్తున్న మండల టిడిపి నాయకులు

# ప్రభుత్వ సంక్షేమాలు ప్రజలకు తెలియజేయండి

## ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

**రామకుప్పం,డిసెంబర్ 21:**
కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద నేతలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. సబ్సిడీ ద్వారా అందిస్తున్న ఈ సైకిల్ రిజిస్ట్రేషన్ వేవంతం చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు అహర్నిశల కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి నారాయణ చారి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నేతలు సీతాపతి, రామ్మూర్తి, శ్రీనివాసరెడ్డి, విశ్వనాథ్, రఘు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మునిరత్నం

# శ్రీ కనకదాస ఉత్సవ విగ్రహం ఊరేగింపు.. 'కురుబరో..నావు కురుబరో" డిజె సాంగులకు స్టెప్పులేసిన యువత...

**బెళుగుప్ప, డిసెంబర్ 21:**
బెళుగుప్పలో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కురుబల ఆరాధ్య దైవం, సాహితీవేత్త, సంగీత విద్వాంసులు శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక కంబళ్ళ సొసైటీ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరంలో ప్రత్యేక అలంకరణలో శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటుచేసి, కురుబ కుల గురువులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గొరవయ్య లకు పాలు తాగించుట కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నుంచి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కుల పెద్దలకు శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువా మెమెంటోలతో సత్కరించారు. సాయంత్రం వాహనానికి పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీ భక్త కనకదాస ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వాహనం ముందు మహిళలు చిన్నారులు, హారతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. గొరవయ్యల సాంప్రదాయ నృత్యాలతో డప్పు కొట్టే కళాకారులతో విన్యాసాలు, ఎంతోఆకట్టుకున్నాయి.
కనకదాస ఉత్సవ విగ్రహాన్ని పురు వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. "కురుబరో... నావుకురుబరో" మరిన్ని డీజే సాంగ్స్ కు యువకులు ఉత్సాహంగా

# ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు

స్టెప్పులే స్తూ, బాణసంచా కాలుస్తూ గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుబ కుల పెద్దలతో పాటు, కుల బాంధవులు పాల్గొన్నారు.



శ్రీ భక్త కనకదాసకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న కుల గురువులు. జయంతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కురుబ కుల బాంధవులు బెళుగుప్ప లో శ్రీ భక్త కనకదాస ఊరేగింపులో పాల్గొన్న కురుబ కుల బాంధవులు







చింతలాయిపల్లిలో వైసిపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం. యాడికి పార్టీ కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు

# ఘనంగా జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**యాడికి, డిసెంబర్ 21:**

యాడికి మండలం లోని యాడికి. రాయలచెరువు. కమలపాడు. బోయరెడ్డిపల్లి. చిక్కేపల్లి. నిట్టూరు. చందన. తదితర గ్రామాలలో ఆదివారం వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ఆపార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యాడికి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు. వైసిపి నాయకులు వెంకట్రామిరెడ్డి. బొంబాయి రమేష్ నాయుడు. బ్రహ్మానందరెడ్డి. మహిళ నాయకురాలు లక్ష్మీదేవి . కాసా చంద్రమోహన్. తదితర నాయకులు కార్యకర్తలు వైఎస్ అభిమానులు పెద్దఎత్తున కార్యాలయం వద్ద నుండి బాణాసంచాను పేలుస్తూ శాంతినగర్ కాలనీలో ఉన్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి. వైసిపి పార్టీ వ్యవస్థాపకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాలు ఆర్థికా భివృద్ధిని సాధించేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తద్వార ఆయన పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం బాటలు వేసిందని ప్రభుత్వ బడులను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్చారన్నారు. గ్రామస్వరాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్దేశ్యంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలను కల్పించి వాలంటరీల ద్వారా ప్రజలకు అన్ని సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల దరికి చేర్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహనరెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆయనకు దేవుడిని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. రాయలచెరువు గ్రామంలో వైసిపి నాయకులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైసిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ వెంకట్రామిరెడ్డి.వైకాపా రైతు విభాగ జాయింట్ సెక్రెటరీ బ్రహ్మానందరెడ్డి. వైకాపా నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు. వైసీపీ కన్వీనర్ సంజీవ రాయుడు, వైసిపి జిల్లా మహిళా కార్యదర్శి లక్ష్మీదేవి. యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్. రాయల చెరువు తలారి నాగేష్. వికలాంగుల జిల్లా నాయకుడు ఉపేంద్ర గౌడ్. చిక్కేపల్లి సర్పంచ్ నాగలక్ష్మి.అశోక రెడ్డి. ఎంపీటీసీలు వెంకట నాయుడు. రాజు. రామ్మోహన్. తిరుపతి. చందన వెంకట్రామిరెడ్డి. భాస్కర్ రెడ్డి. రామకృష్ణ. రంగా మల్లికార్జున. బాల గంగయ్య ఆదినారాయణ రెడ్డి. భాస్కర్. బాల్ రెడ్డి మధు మురళి. ఘన . మధు. రామయ్య. రామాంజనేయులు. నారాయణరెడ్డి.దేవనాత్ రెడ్డి భయపరెడ్డి. జగదీశ్వర్ రెడ్డి. తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




యాడికి లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైసీపీ నాయకులు



చిక్కేపల్లిలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ నాగలక్ష్మి వైసీపీ నాయకుడు అశోక్ రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు






రాయలచెరువు పార్టీ కార్యాలయం వద్ద జగన్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు. రాయలచెరువు వైసిపి కార్యాలయంలో జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు. బోయరెడ్డిపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకుడు ఓబులేష్ వైసిపి నాయకులు అభిమానులు

## ఎంఎస్ రాజుకు శుభాకాంక్షలు

*రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వి ఎం పాండురంగప్ప..*

**రొళ్ల, డిసెంబర్ 21 :**

హిందూపురం లోక్‌సభ టిడిపి అధ్యక్షులుగా నియమితులైన మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎం ఎస్ రాజుకి రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప శుభకాంక్షలు తెలిపారు. నిబద్ధతతో పనిచేసే ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు కు పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్షులు గా నియమించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో చురుకుగా పనిచేసేవారికి పదవులు వరిస్తాయని తెలిపారు.






ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం తీసుకున్న నాయకులు

## జనార్ధనపురం పంచాయతీలో వైసీపీకి ఎదురు దెబ్బ

*ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం తీసుకున్న 30 కుటుంబాలు..*

**వింజమూరు, డిసెంబర్ 21**

వింజమూరు మండలం లోని జనార్ధనపురం పంచాయతీకి చెందిన 30 ఎస్సీ కుటుంబాలు ఆదివారం నాడు రాత్రి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ లోనికి తెలుగుదేశం కండువా కప్పి సాధారంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి,సీనియర్ నాయకులు నాదెండ్ల వంశీ గ్రామ పార్టీ అధ్యక్షులు, నల్లపునేని నాగేంద్ర,బూత్ కన్వీనర్ కర్నాటి మోహన్ రావు, నల్లపునేని నాగ మల్లేష్ ఆధ్వర్యంలో వైసిపి ఉపసర్పంచ్ అంకి అబ్రహం వారి అనుచర వర్గం 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేస్తున్న సేవా అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులమై టిడిపి పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని సంక్షేమానికి ఎలాంటి కొదవ లేకుండా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని వారు తెలిపారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి పని చేస్తామని తెలిపారు.




పార్టీలో చేరిన వారిలో తాళ్లూరు రవి, తాళ్లూరి ప్రసాద్, తాళ్లూరు దయాకర్, తాళ్లూరు పెదమాల కొండయ్య, తాళ్లూరు జార్జి, అంకి మోషి, తాళ్లూరి పద్మమ్మ, తాళ్లూరి రాణమ్మ, తాళ్లూరి రమణమ్మ, తాళ్లూరు దేవదానం, తాళ్లూరి నారాయణ, తాళ్లూరు మోష, తాళ్లూరి సంజీవ, తాళ్లూరు గణేష్, తాళ్లూరి చినబాబులు, నాయకులు ఏగినేని శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# బెళుగుప్పలో 97 శాతం పల్స్ పోలియో

**బెళుగుప్ప, డిసెంబర్ 21:**

బెళుగుప్ప మండలం పరిధిలోని బెళుగుప్ప, శ్రీరంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అధికారులతో పాటు, టిడిపి నాయకులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 36 పల్స్ పోలియో బూతులలో 4867 మంది చిన్నారులను గుర్తించగా,4698 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి మండల వ్యాప్తంగా 97 శాతం నమోదైనట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మండల కేంద్రమైన బెళుగుప్ప లోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో బూతులో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, పంచాయతీ కార్యాలయంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య లు 0–5 వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ గ్రామాల్లో అధికారులతో పాటు , ఆయా గ్రామాల్లోని నాయకులు పల్స్ పోలియో కార్యక్రమంలో ఎంత ఉత్సాహంగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నేడు సోమవారం పోలియో చుక్కలు వేయని చిన్నారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషి, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య,హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు , అంగన్వాడీ సిబ్బంది,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.




బెళుగుప్పలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తున్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున




బెళుగుప్ప పంచాయతీ కార్యాలయంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య ఆవులెన్న లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ రామ్మోహన్

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**రొళ్ల, డిసెంబర్ 21 :**

వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలను రొళ్ల,కాకి,పిల్లిగుండ్లు గ్రామాల్లో ఆదివారం వైయస్ రాజశేఖర్ రెడ్డి,విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తోలుత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి బాణసంచా పేల్చి ఈ జన్మదినం వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లు అనంతరాజు, భూతరాజు, సీనియర్ నాయకులు అశ్వాతనారాయణ నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర,వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డి, వార్డ్ మెంబెర్ వజిర్ షైక్,యువ నాయకులు ప్రసన్నకుమార్, సోమశేఖర్, రవికుమార్, ఈరన్న,వైకాపా మండల ప్రధాన కార్యదర్శి మంజునాథ్,వైకాపా యూత్ వింగ్ సంయుక్త కార్యదర్శి దొమ్మరహట్టి రవికుమార్, వైకాపా నాయకులు ఎర్రగుంటేశ్వర, కార్యకర్తలు పాల్గొన్నారు.





కేక్ కట్ చేస్తున్న నాయకులు. ఎం. రాయపురం లో కేక్ కట్ చేస్తున్న నాయకులు. కాకి లో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ లక్ష్మి మాజీ సర్పంచ్ నాగేంద్ర, ఎర్రగుంటేశ్వర


కుటుంబ సభ్యులతో కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బాష

## జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

**కౌతాళం, డిసెంబర్ 21:**
మండలం కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభిమాని ఎన్టీఆర్‌నగర్ బాష గృహంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా లింగన్న గౌస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులతో కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బాష

## రాయలసీమలో హెచ్ ఆర్ సి, లోకాయుక్త కొనసాగింపులో కూటమి చిత్తశుద్ధి ఎంత?

అన్నీ అమరావతికే అంటున్న కూటమి ప్రభుత్వం హెచ్‌ఆర్సీ,లోకాయుక్త కార్యాలయాలను కర్నూలులో కొనసాగించడానికి నిర్ణయం తీసుకోవడం రాయలసీమ వాసులకు ఒకింత ఆశ్చర్యాన్ని కలుగ చేస్తున్నది. కూటమి ప్రభుత్వ ఆధిపత్య రాజకీయ ఆలోచనను మార్చుకోవడం అంటే అది ముమ్మాటికీ రాయలసీమ ఉద్యమకారుల పోరాట పలితమే.కర్నూల్ లోనే హెచ్ ఆర్ సి,లోకాయుక్త కార్యాలయాలు కొనసాగిస్తామని ఈ ప్రభుత్వం హైకోర్టుకు నివేదించడం హర్షించదగ్గ విషయమే. గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణలో బాగంగా కర్నూల్ లో ఏర్పాటు చేసిన



లోకాయుక్త,హెచ్ ఆర్ సి కార్యాలయాలకు శాశ్వత బిల్డింగ్ లను ఇప్పటికైనా వెంటనే మంజూరు చేయాలి, అలాగే గత ప్రభుత్వం నిర్మించతలపెట్టిన నేషనల్ లా యూనివర్సిటీ ని కూడా జగన్నాథ గుట్టపైనే నిర్మాణ పనులను కొనసాగించాలి,అలాగే కూటమి పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం హైకోర్టు బెంచ్ వెంటనే కర్నూల్ లో ఏర్పాటు చేయాలి,గతంలో చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేసిన గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టు లను, జగన్ మోహన్ రెడ్డి గారు గత ప్రభుత్వంలో నిర్మించతలపెట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కూడా వెంటనే చేపట్టాలి,తుంగభద్ర సమాంతర కాలువను సిద్దేశ్వరం దగ్గర కృష్ణా? నదిపై బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ, కుందూనదిపై రాజోళి, జోళదరాశి ప్రాజెక్టు లను, కొలిమిగుండ్ల మండలంలో గత ప్రభుత్వం దాదాపు 28 టీ ఎమ్ సి ల సామర్థ్యంతో నిర్మించతలపెట్టిన పెట్నికోట రిజర్వాయర్ ను,గాలేరు- నగరిని,హంద్రీ-నీవా కు అనుసంధానం చేసే పనులను వెంటనే కొనసాగించి,అభివృద్ధి వికేంద్రీకరణకు బాటలు వేసి, రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పడితే తప్ప కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని రాయలసీమ ప్రజలు విశ్వసించరు.

**- కె.వి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, "వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక" అనంతపురం.**

## 23న కొత్తచెరువులో మెగా జాబ్ మేళా

**పుట్టపర్తి, డిసెంబర్, 21:**
పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలంలో ఈ నెల 23న మంగళవారం ఉదయం 9.00 గంటలకు శివసాయి డిగ్రీ కళాశాల మైదానంలో మెగా జాబ్ మేళాను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లక్ష్యం మేరకు కూటమి ప్రభుత్వం లో ఏ ఐదేళ్లలో రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఉద్యోగాల కల్పన ధ్యేయంగా పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రత్యేక జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర వెల్లడించారు. కొత్త చెరువు శ్రీ శివ సాయి డిగ్రీ కళాశాల మైదానంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



చిన్నతుంబళంలో జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు. స్వీట్లు పంచుకొంటున్న వైసీపీ నాయకులు

# సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ జగన్మోహన్ రెడ్డి

### ఘనంగా జన్మదిన వేడుకలు..

**పెద్దకడబూరు, డిసెంబర్ 21 :**
సంక్షేమ పథకాల ప్రదాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు గ్రామంలోని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి స్వగృహం వద్ద, స్థానిక ఎస్సీ కాలనీలోని దొడ్డిమేకల సర్కిల్ నందు జగన్ యూత్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వైసీపీ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అలాగే గంగులపాడు గ్రామంలో వైసీపీ నాయకులు రమేష్, బాషా ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చిన్నతుంబళం గ్రామంలో మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్, వైసీపీ నేత చిన్న వీరేష్ ఆధ్వర్యంలో జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలనలో ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. పేదలకు నేరుగా సంక్షేమ ఫలాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారన్నారు. ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం జగన్ అనుసరించిన సంక్షేమ పథకాల అమలును పాటిస్తున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల ప్రదాతగా, గ్రామ, పట్టణ సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్ ఏపీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని కొనియాడారు. ఏపీకి ఏకంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తెచ్చి పేదలకు వైద్య విద్యను దగ్గర చేసిన పేదల ఆశాజ్యోతి జగన్ అని ప్రశంసించారు. నాడు - నేడు పథకం దేశానికే తలమానికంగా నిలిచిందని, ఈ పథకం ద్వారా బడులు, ఆసుపత్రులు కార్పొరేట్ ను తలదన్నే విధంగా మారాయని తెలిపారు. రైతు భరోసా, విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా వంటి పథకాలు జగన్ ఎప్పటికీ పేదల మనిషిగానే నిలబెడతాయన్నారు. వైఎస్ జగన్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, పేదలు, బడుగు బలహీన వర్గాల సేవకు అంకితం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీవిద్య, ఎంపీటీసీ సుజాత, మాజీ ఎంపీపీ రఘురామ్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శివరామరెడ్డి, వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు గజేంద్రరెడ్డి, ఉప సర్పంచ్ విజేంద్రరెడ్డి, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వార్డు సభ్యులు బ్రహ్మయ్య ఆచారి, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, నాయకులు బారుసబ్బు అనిల్, కొరవ సుందరం, కుమార్, బోయ శాంతిరాజు, బాపురం హనుమంతరెడ్డి, చిన్నతుంబళం ఉసేని, ఇస్సాక్, యోహాను, సోమప్ప ధని, లింగన్న ధని, గోసలి మహదేవ, చాకలి నారాయణ, గుండాల మహదేవ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి


జగన్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న వైసీపీ నాయకులు

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**కౌతాళం, డిసెంబర్ 21:**
మండలం కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. జన్మదిన వేడుకలు సందర్భంగా కౌతాళం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయం నుండి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వరకు కార్యకర్తలు అభిమానులు ర్యాలీగా వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం. దగ్గర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి కౌతాళం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కన్వీనర్ దేశాయ్ ప్రహ్లోద ఆచారి అధ్యక్షతన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కౌతాళంలో గవర్నమెంట్ హస్పిటల్ నందు బాలింతలకు దేశాయి ప్రహ్లోద ఆచారి బ్రెడ్లు పండ్లు ఫలహార్లను అందించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి. మాజీ సర్పంచ్ అవతారం వైస్ సర్పంచ్ సక్రీ తిక్కయ్య కో-ఆప్షన్ మెంబర్ మాబు సాబ్ మండల నాయకులు హై స్కూల్ మాజీ చైర్మన్ వద్దే రాము, ఉమాపతి సుగరప్పా ధని సమ్మద్ ,%హా=జ్జూ% ట్రేడింగ్ యూనియన్ కమిటీ లీడర్ వద్దే చిన్న ఉసేని , మరి స్వామి, లింగారెడ్డి, పాల్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎంపిటిసి మూకన్నా, ఎన్టీఆర్ నగర్ భాష ,లక్ష్మీ నగర్, రామన్న కామవరం ప్రహ్లోద యువజన మండల కార్యవర్గ సక్రీ శ్రీ రామ్, వద్దే గురు, ఖలీల్, అనీఫ్, సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ, రవి, సుధాకర్, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కౌతాళం మండల అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లాద ఆచారి


వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం. ప్రభుత్వ హాస్పిటల్‌లో గర్భిణులకు పండ్లు పంపిణీ చేస్తున్న దేశాయ్ ప్రహల్లాద ఆచారి సర్పంచ్ పాల్ దినకర్ ఎంపీపీ బుజ్జి స్వామి. మామ్ సబ్


గంగులపాడులో జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## నదిచాగిలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**కౌతాళం, డిసెంబర్ 21:**
మండలంలో నదిచాగి గ్రామంలో వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల నాయకులు నదిచాగి రామన్నగౌడ, సర్పంచ్ మహేష్, ఎంపిటిసి లింగన్నగౌడ ,మరియు నాయకులు ,కబ్బేరు మరెప్ప, బగ్గురగౌడ, మాజీ ఎంపిటిసి ఈశప్ప గౌడ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందించిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి , చిన్న పిల్లల నుండి పండు ముసలి వాళ్ళ దగ్గర వరకు సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో స్థానం పొందిన నాయకులు ఎవరంటే మొదటగా గుర్తొచ్చేది వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన బాటలోన్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని నాయకులు తెలిపారు, వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా జగన్ గారిని గెలిపించుకుని సీఎం హెూదాలో జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటామని సర్పంచ్ మహేష్, ఎంపిటిసి లింగన్నగౌడ ఆశాభావం వ్యక్తం చేశారు, జై జగన్ , జై బాలనాగిరెడ్డి నినాదాలతో మారుమోగింది, కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగేష్, కన్వీనర్ కురువ ఆదెప్ప, బోయ ఆంజనేయ, జంబన్న గౌడ, మౌలాస, బసన్నగౌడ, చాలువాది రమేష్ మాదిగ రాము, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్న రామును గౌడ లింగన్న గౌడ్


వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్న రామును గౌడ లింగన్న గౌడ్

## చిన్నారుల నిండు జీవితానికి రెండే పల్స్ పోలియో చుక్కలు

**బిజెపి జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ**

**కౌతాళం, డిసెంబర్ 21:**
మండల కేంద్రంలోని ఎంపీ ఎస్ డబ్ల్యూ స్కూల్‌లో మండల వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు చిన్నారుల నిండు జీవితానికి రెండే పల్స్ పోలియో చుక్కలు వారి జీవితాన్ని మారుస్తాయని తెలిపారు. అదేవిధంగా పోలియో వంటి వ్యాధిని తరిమి కొట్టాలంటే ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌతాళం బిజెపి మండల అధ్యక్షులు వెంకన్న , బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,బిజెపి మండల ట్రెజరర్ లింగన్న,మరియు బిజెపి మండల నాయకులు రామచంద్ర,ఖాదర్ ఖాన్, కృష్ణానంద,జంగ్లీ బాష తదితరులు పాల్గొన్నారు.


పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ


పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ

# నిండు ఆరోగ్యానికి ధ్యానమే మార్గం

### ప్రపంచ ధ్యాన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..

**ఉదయగిరి(వింజమూరు), డిసెంబర్ 21**
నిండు ఆరోగ్యానికి ధ్యానమే మార్గమని, ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నాడు వింజమూరులోని శ్రీ వేద వ్యాస వశిష్ట ధ్యాన మందిరం నందు జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవం లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యానులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధ్యానం దిన చర్యలో భాగమన్నారు. ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని, అనారోగ్యాన్ని జయించవచ్చునని తెలిపారు. అనంతరం శ్రీ వేద వ్యాస వశిష్ట ధ్యాన మందిరం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధ్యానులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు, టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి,మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కరకల నాగిరెడ్డి, ధ్యానులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్


ప్రశంసాపత్రాలు అందిస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్

# బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్ పార్టీలో చేరికలు

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 21:**
ఎమ్మిగనూరు పట్టణ యువత భారీగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు!కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక సమక్షంలో ఎమ్మిగనూరు పట్టణ యువత భారీ ఎత్తున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యంగా 8వ వార్డు నుంచి 30 మంది యువకులు పార్టీ కండువులు కప్పుకొని చేరారు. రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు శ్రీ బుట్టా ప్రతాప్ గారు, ఎమ్మిగనూరు నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో యువతకు ఉపాధి, సంక్షేమాలు అందుతున్నాయని, శ్రీమతి బుట్టా రేణుక సేవలు, కార్యకర్తలపై అభిమానం, ఎమ్మిగనూరు అభివృద్ధి, యువతకు విద్య-ఉపాధి కల్పనలో ఆమె నాయకత్వాన్ని బలపరుస్తామని చెప్పారు. బుట్టా ప్రతులు అడుగుజాడల్లో నడుస్తామని యువకులు స్పష్టం చేశారు. పార్టీలో చేరిన యువత 8వ వార్డు బండారి యోహాను,బండారి చక్రవర్తి, బండారి హనోకు,కదిరికోట ప్రేమ్ సాగర్, మద్రి చిన్న,అరుణ్ ,రాజు,అశోక్ ,సంజయ్,ఆనంద్ ,అక్షయ్,నాగరాజు ,కదిరికోటసురేష్, బొంబాయిరాజు, విజయ, రాత్నంబాబు, కదిరికోట నవీన్ బాబు, కదిరికోట వంశీ, మద్రి శేషు, బండారి చిన్నయ్య, మద్రి ఆనంద్, బండారి ఏసేపు, అరుణ్ కుమార్, జ్యోతి రాజ్, బండారి విజయ్, బండారి విక్టర్, బండారి సురేష్, బండారి విజయ్, రాజారావ్ లతో పాటు దాదాపుగా 200 మంది



యువత పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేష్ ప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు శివప్రసాద్ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి , నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కేఆర్ రామకోటేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు మండల యువజన విభాగం అధ్యక్షులు బి బసిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న బుట్టా రేణుక. రేణుకను సన్మానిస్తున్న నాయకులు